

క్రీడా సంబరాలకు నవోదయ విద్యాలయం

ముస్తాబు

- వర్గల్‌లో నేటి నుంచి క్లస్టర్ లెవల్ బాల్‌గేమ్స్
- ప్రారంభించనున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

16

క్రీడోత్సవాలకు సిద్ధమైన మైదానం

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

సిద్దిపేట

16

సోమవారం 21 ఆగస్టు 2017



ఊరించి ఉసూరుమనిపించి..

ఉదయం నుంచి కమ్ముకున్న మేఘాలు

సాయంత్రం ముసురుతో సరి..

అల్పపీడన ద్రోణి ప్రభావంతో జిల్లాలో రెండు రోజులు మోస్తారుగా వర్షాలు కురిశాయి. ఆదివారం నీలిమేఘాలు కమ్ముకోవడంతో భారీవర్షం కురుస్తుందని ప్రజలు, రైతులు భావించారు. కానీ వరుణుడు ఊరించి ఉసూరుమనిపించాడు. చివరికి సాయంత్రం కాస్త కరుణించి ముసురుతో సరిపెట్టాడు.



హైదరాబాద్ రోడ్డు పొన్నాల సమీపంలో కమ్ముకున్న మబ్బులు



'మొక్క'వోని దీక్ష..

వనమే ప్రతిచోట

హరితహారంలో కొత్త ఒరవడి

- జనంలో స్ఫూర్తిని నింపిన మంత్రి హరీశ్‌రావు
- జన్మదినాలను పురస్కరించుకొని మొక్కలు నాటుతున్న ప్రజలు
- ప్రేరణతో ముందడుగువేస్తోన్న జనం

సెంటర్ స్ప్రెడ్‌లో

మావోయిస్టు మాజీ నేత శ్రీరాముల శ్రీనివాస్ అరెస్ట్

గజ్వేల్ న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి చర్లపల్లి జైలుకు తరలించిన పోలీసులు

గతంలో దొరికిన అక్రమ ఆయుధాల కేసులో అరెస్ట్ చేసిన పోలీసులు

వార్తమెయిన్‌లో



రేషన్ సరుకులు తీసుకుంటున్న లబ్ధిదారులు (ఫైల్)

ఒక్కొక్కటిగా కనుమరుగు!

- రేషన్ సరుకులు పేదలకు దూరమవుతున్నవైనం
- ప్రస్తుతం బియ్యానికే పరిమితం
- ప్రజలపై మోయలేని భారం
- క్రమంగా 13 సరుకుల సరఫరా బంద్

2



మొక్కలను పంపిణీ చేస్తున్న అధికారులు

మొక్కలను పెంచి పరిరక్షించే బాధ్యత అందరిదీ

మర్కుక్: కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా ప్రతిఒక్కరి ఇంటి ఎదుట విధిగా మొక్కల పెంపకం చేపట్టాలని మర్కుక్ ప్రత్యేకాధికారి, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌బాబు, గడ ప్రత్యేకాధికారి హన్మంతరావు పిలుపునిచ్చారు. హరితహారంలో భాగం గా ఆదివారం మర్కుక్ మండల పరిధిలోని మర్కుక్, పాములపర్తి గ్రామాల్లో మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్థులు, మహిళా సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఇచ్చే మొక్కలను పెంచి వృక్షాలుగా చేసే బాధ్యత అందరిపై ఉందన్నారు. పంపిణీ చేసే 12 మొక్కలను కుటుంబ ఆస్తిగా చూసి పెంచుకోవాల్సిన అవసరముందన్నారు. గ్రామంలో ఒక్కొక్క ఇంటికీ మొదటి విడతగా ఆరు మొక్కలు పంపిణీ చేశారు. మొక్కలను గ్రామ పంచాయతీ కార్యదర్శులు వార్డుల వారీగా తీసుకెళ్లి ప్రతి ఇంటికి అందించారు. రెండు గ్రామాల్లో 24 వేల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్లు మల్లేశ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవోలు దిలీప్‌కుమార్, శ్రీనివాస్, సర్పంచ్‌లు నర్సింలు, చంద్రకళ, ఎంపీటీసీలు స్వప్న, గీత, ఏపీవో సురేందర్, టీఏ, పలువురు పాల్గొన్నారు.

సీఎం రాక కోసం ఎదురు చూసిన మహిళలు

కేసీఆర్ ఆదివారం మర్కుక్, పాములపర్తి గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారని రెండు రోజులుగా జిల్లాస్థాయి అధికారులు గ్రామంలోని పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు వీధులను శుభ్రం చేశారు. సీఎం తమ గ్రామాలను సందర్శిస్తాడన్న గంపెడాశతో గ్రామ మహిళలు, యువకులు, ఉదయం నుండే వేచిచూశారు. చివరికి ముఖ్యమంత్రి రెండు గ్రామాల వద్ద ఆగకపోవడంతో నిరాశ చెందారు.

ఒక్కొక్కటిగా కనుమరుగు!

- **రేషన్ సరుకులు పేదలకు దూరమవుతున్న వైనం**
- **క్రమంగా 13 సరుకుల సరఫరా బంద్**



గజ్వేల్‌అర్బన్: పేదలకు రాయితీపై నిత్యావసర సరుకుల పంపిణీ చేసే రేషన్ దుకాణాలు బియ్యానికే పరిమితమవుతున్నాయి. ప్రస్తుతం రేషన్ అంటే బియ్యం అనే పరిస్థితి నెలకొంది. గతంలో సబ్సిడీపై 13 రకాల నిత్యావసరసరుకులు పంపిణీ చేసిన ప్రభుత్వం ప్రస్తుతం కేవలం బియ్యంతోనే సరిపెడుతోంది. ప్రస్తుతం రేషన్ దుకాణాల ద్వారా బియ్యం, గ్యాస్ కనెక్షన్ లేని వారికి కిరోసిన్‌ను మాత్రమే సరఫరా చేస్తున్నారు. కిలో బియ్యం కేవలం రూపాయికే పంపిణీ చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌తో పోలిస్తే బియ్యం ధరలో మాత్రమే భారీ వ్యత్యాసం ఉంటుంది. ఇది వరకు ఒక్కోకార్డుపై అరకిలో చక్కెర 13.50 పైసలకు పంపిణీ చేసేవారు చక్కెరపై కేంద్రం సబ్సీడీ నిలిపివేయడంతో రాష్ట్రప్రభుత్వం కూడా పంపిణీ చేయకుండా చేతులు ఎత్తేసింది. గత ఏప్రిల్ నుంచి చక్కెర పంపిణీ జిల్లాలో పూర్తిగా నిలిచిపోయింది. రేషన్ కార్డులున్న కుటుంబసభ్యులకు ఒక్కొక్కరికీ ఆరుకిలోల చొప్పున మాత్రమే బియ్యం పంపిణీ చేస్తున్నారు. అంత్యోదయ, అన్నపూర్ణకార్డులకు మాత్రం 35 కిలోల బియ్యం, అరకిలో చక్కెరను పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో భారీగా నిత్యావసర సరుకులు తీసుకునే వారున్నారు. బహిరంగమార్కెట్‌లో నిత్యా వసర సరుకుల ధరలు మండిపోతుంటే మరోవైపు రేషన్ దుకాణాల్లో నిత్యావసర సరుకులు తగ్గుతున్నా యి. ఫలితంగా కార్డున్నా అంతగా ప్రయోజనం లేకుండా పోయిందని లబ్ధిదారులు వాపోతున్నారు గతంలో అమ్మహస్తం పథకం ద్వారా రూ.185కు తొమ్మిది రకాల సరుకులు అందేవి. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం, ఉప్పు, కందిపప్పు, చక్కెర, గోధుమపిండి, కిరోసిన్, సబ్బులు, పామాయిల్, చింతపండు అందించేవారు. సబ్సీడీ సరుకులు పక్కదారి పడుతున్నాయన్న కారణంతో ప్రభుత్వం వీటిని పూర్తిగా రేషన్ సరుకుల జాబితా నుంచి తొలగించి, ప్రస్తుతం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారు. పంచదార, పప్పులు వంటి నిత్యావసర సరుకుల ధరలు అధికమవ్వడంతో నిరుపేదలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా నిత్యావసర సరుకులు ప్రభుత్వం యథావిధిగా అందించాలని కోరుతున్నారు. సబ్సీడీ సరుకులు పంపిణీ చేయడంతో పాటు ప్రత్యేకకౌంటర్లు ఏర్పాటు చేసి తక్కువ ధరలకు సరుకులను విక్రయించి నిరుపేదలను ఆదుకోవాలని కోరుతున్నారు.డీలర్లు కూడా కమిషన్ తక్కువ పేరుతో సరుకులను నిరుపేదలకు అందించేందుకు ఆసక్తి చూపడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అపూర్వం..ఆత్మీయ సమ్మేళనం

- **3 దశాబ్దాల తర్వాత అందరం ఒకేచోట కలవడం సంతోషంగా ఉంది**
- **ఎవర్ గ్రీన్ క్లబ్‌ను విస్తరించి సేవా కార్యక్రమాలు చేపడుతాం**
- **ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్**



ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్‌ను సన్మానిస్తున్న ఎవర్ గ్రీన్ సభ్యులు

సిద్దిపేట కల్చరల్ : ఏనాడో విడిపోయిన వారు మూడు దశాబ్దాల తర్వాత కలిశారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతో 1979లో స్థాపించిన 'ఎవర్ గ్రీన్' సభ్యులు ఆదివారం సిద్దిపేటలో ఒకే వేదికపై కలిసి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సిద్దిపేట శివారులోని బైరి అంజయ్య గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆనాటి నుండి చేసిన సేవా కార్యక్రమాలపై తమ అనుభూతులను పంచుకున్నారు.

ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తా
- ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

"నా ప్రాణం ఉన్నంత కాలం పేద ప్రజలకు సేవే లక్ష్యంగా పని చేస్తా. 1979లో పేదలకు సేవ చేయాలని మిత్రులతో కలిసి ఎవర్ గ్రీన్ క్లబ్‌ను స్థాపించాం. క్లబ్ స్థాపించిన నాటి నుండి ఏనాడు క్లబ్‌ను మరచిపోలేదు. రాజకీయంగా నాకు క్లబ్ గుర్తింపును తెచ్చిపెట్టింది.

కులమతాలకు అతీతంగా ఉంటూ సేవ చేయడం వల్లే దీవేనతో ఈ స్థాయికి ఎదిగాను. సభ్యులందరూ పిలవగానే వచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ వచ్చిన 62 మందికి ఆయన మెమెంటోలు అందించి సన్మానించారు. సభ్యుల కష్ట నష్టాలపై ఎల్లప్పుడూ ఒక హనుమంతుడిలాగా అందుబాటులో ఉంటా. క్లబ్‌ను మరింతా విస్తరించి సేవా కార్యక్రమాలు చేపడుతా. ఈ వయసులో ఆరోగ్యపరంగా ఏవైనా ఇబ్బందులుంటే సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చే విధంగా కృషి చేస్తా" అని తెలిపారు.

సంతోషంగా ఉంది
- ప్రతాని రామకృష్ణగౌడ్, తెలంగాణ ఫిలిం చాంబర్ చైర్మన్

30 సంవత్సరాల తర్వాత అందరిని ఒకేవేదికపై కలవడం సంతోషంగా ఉంది. ఏనాడు కూడా అందరిని ఇలా మళ్లీ కలుస్తానని అనుకోలేదు. రాబోయే రోజుల్లో ఫిలింనగర్‌లో ఎవర్‌గ్రీన్ క్లబ్‌ను విస్తరించి సేవా కార్యక్రమాలు చేయడానికి కార్యాచరణ రూంపొందిస్తాం. ఎమ్మెల్సీ ఫారూఖ్ ఈస్థాయికి చేరుకున్నా క్లబ్‌ను ఏనాడు మరిచిపోకుండా సేవా కార్యక్రమాలందించాలని చేస్తున్న కృషి అభినందనీయం.

సేవా కార్యక్రమాల్లో నా వంతు సేవలందిస్తా
- సిద్దా అనిల్‌కుమార్ , రిటైర్డ్ డీసీపీ

ఎవర్ గ్రీన్ క్లబ్ ద్వారా నిర్వహించే సేవా కార్యక్రమాల్లో పాల్గొని నా వంతుగా సేవలందిస్తాను. సిద్దిపేట మండలం మిట్లపల్లి గ్రామంలో పుట్టి పెరిగాను. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యనభ్యసించాను. నేడు అడిషనల్ డీసీపీ స్థాయికి చేరి ఉద్యోగ విరమణ పొందాను. 30 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రజాసేవా చేసే అవకాశం భగవంతుడే కల్పించాడు.

అందరినీ సమన్వయం చేస్తున్నా
- ఎన్.సికిందర్, ఎవర్‌గ్రీన్ క్లబ్ సభ్యుడు

ఎవర్‌గ్రీన్ సభ్యులందరినీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ సూచన మేరకునెల రోజుల నుంచి సమన్వయం చేసి ఒకే వేదికపై కలిసేలా ఏర్పాటు చేశాను. ఎట్టకేలకు క్లబ్ సభ్యులందరూ ఇక్కడ కలవడం ఎంతో సంతోషంగా ఉంది.



సింగాటంలో విచారణ చేస్తున్న ఏసీపీ నర్సింహారెడ్డి

అట్రాసిటీ కేసులపై ఏసీపీ నర్సింహారెడ్డి విచారణ

గజ్వేల్‌అర్బన్: గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై ఏసీపీ నర్సింహారెడ్డి విచారణ చేపట్టారు. సింగాటం సర్పంచ్ దాసరి నర్సింలును అదే గ్రామానికి చెందిన ఊడెం మల్లారెడ్డి, ఎర్ల లక్ష్మారెడ్డి, ఎర్ల లింగారెడ్డి, తాటికొండ రాంరెడ్డి, కీస చిన్న లింగాగౌడ్, తాటికొండ సంజీవరెడ్డి కులం పేరుతో దూషించారని సర్పంచ్ ఫిర్యాదు మేరకు నర్సింహారెడ్డి దర్యాప్తు నిర్వహించారు. ఆయనవెంట సీఐ సతీశ్, ఎస్‌ఐ కమలాకర్ తదితరులున్నారు.

మద్దూరులో...



మద్దూరులో బాధిత సర్పంచ్‌ను విచారిస్తున్న సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డి

మద్దూరు: తనను కులం పేరుతో సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, వంగపల్లి గ్రామానికి చెందిన దొంతి రాజిరెడ్డి, దొంతి బుచ్చిరెడ్డి దూషించారని రేబర్తి గ్రామ సర్పంచ్ అందె భూపతి మద్దూరు పోలీస్‌స్టేషన్‌లో చేసిన ఫిర్యాదు మేరకు సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డి ఆదివారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మద్దూరు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న ఏసీపీ కేసు గురించి ఆరా తీశారు. అనంతరం రేబర్తి సర్పంచ్ అందె భూపతితో పాటు సాక్షులు మర్మాముల ఎంపీటీసీ సుందరగిరి పర్శరాములు, వల్లంపట్ల సర్పంచ్ గూళ్ల ఆనందంను విచారించారు. మండల సర్వసభ్య సమావేశంలో జరిగిన సంఘటనతో పాటు బయట చోటుచేసుకున్న ఘటనపై విచారణ జరిపారు. ఈ సందర్భంగా మండలసభలో చోటుచేసుకున్న ఘటనపై తీసిన వీడియో క్లింపింగ్‌ను అందించాలని తెలిపారు. ఏసీపీవెంట సీఐ చంద్రశేఖర్, ఎస్‌ఐ వీరేందర్ తదితరులున్నారు.

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

హుస్నాబాద్: పట్టణంలోని నాగారం రోడ్డుకు చెందిన పూదరి రేణుక(45) అనే వివాహిత ఆదివారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారం రోజులుగా బీపీ పెరుగుతుండడంతో మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

కొండాపూర్ పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

మద్దూరు: మండలంలోని కొండాపూర్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రికార్డుల్లో నమోదు చేయకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు నెలవారి నివేధికల్లో తేలడంతో జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయడంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఈవోపీఆర్డీ శ్రీనివాసవర్మ తెలిపారు. ఈ విషయమై ఆదివారం ఈవోపీఆర్డీ మాట్లాడారు. ప్రభుత్వం గ్రామపంచాయతీకి మంజూరు చేసిన 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఎలాంటి రికార్డులు నమోదు చేయడకుండా రూ. 5.32 లక్షలు ఎస్టీవో కార్యాలయంలో డ్రా చేసినట్లు నివేధికల్లో బయటపడిందన్నారు. ఈ నిధులకు సంబంధించి ఎలాంటి రికార్డులు అందజేయకపోవడంతో జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశామని శ్రీనివాసవర్మ తెలిపారు. దీంతో జిల్లా పంచాయతీ అధికారి కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. త్వరలో దుర్వినియోగమైన నిధులను పంచాయతీ కార్యదర్శి వద్ద నుంచి రికవరీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌ని వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ఖర్చుచేసిన నిధులకు సంబంధించి అన్ని రికార్డులున్నాయని తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ-II, హైదరాబాద్

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ సంజయ్ కుమార్
శాఖ ఫోన్ నం. 040 - 23147100, 23147103, ఇ-మెయిల్ ID : kumarsss@sbi.co.in
శాఖ ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in, మొబైల్ నం.: 7893331595, ల్యాండ్ లైన్ నం. (ఆఫీస్): 040-23147100/23147103

డోర్.నం. 3-4-1013/ఎ, 1వ అంతస్తు, CAC, TSRTC బస్ స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్ - 500027, ల్యాండ్ లైన్ (ఆఫీస్): 040-23147100/106, E-mail ID: sbi.18359@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు చార్జ్ చేసిన స్థిర & చరాస్తుల అమ్మకం. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తి/ఆస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారియగు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"ఏది ఉంటే అది ప్రాతిపదిక"**పై బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ కేసులలోని చార్జ్ చేయబడిన ఆస్తి/ఆస్తులను ఇ-వేలం (SARFAESI చట్టం, 2002 క్రింద) నిర్వహించబడునని యావన్మందికి తెలియజేయడమైనది.

రుణగ్రహీత (ల) పేరు: **M/s. అల్యూమినియం ఇండియా**, దాని మేనేజింగ్ భాగస్వామి శ్రీ సురేష్ వ్యాస్‌చే ప్రాతినిధ్యం వహిస్తున్న భాగస్వామ్య సంస్థ, నమోదిత కార్యాలయం: 4-3-41, హిల్ స్ట్రీట్, సికింద్రాబాద్ - 500003 మరియు ప్లాట్ నం. 14, ఫేజ్-IV, IDA జీడిమెట్ల, హైదరాబాద్.

రుణగ్రహీతలు/హామీదారుల పేర్లు: **(1) M/s. అల్యూమినియం కోచ్ బిల్డర్స్ (యజమాని: స్వర్గీయ శ్రీ బైజు వ్యాస్)**, ప్లాట్ నం. 14, ఫేజ్-IV, IDA జీడిమెట్ల, హైదరాబాద్. **(2) శ్రీ సురేష్ వ్యాస్ తండ్రి స్వర్గీయ శ్రీ చిరంజి వ్యాస్**, ఇ.నం. 61-ఎ (కొత్త నం. 2-2-139/సి), ఎం.జి రోడ్డు, సికింద్రాబాద్ - 500003. **(3) శ్రీ నిరంజన్ వ్యాస్ తండ్రి స్వర్గీయ శ్రీ చిరంజి వ్యాస్**, ఇ.నం. 61-ఎ (కొత్త నం. 2-2-139/సి), ఎం.జి రోడ్డు, సికింద్రాబాద్ - 500003. **(4) శ్రీ కార్తీక్ వ్యాస్, తండ్రి: స్వర్గీయ శ్రీ బైజు వ్యాస్**, ఇ.నం. 61-ఎ (కొత్త నం. 2-2-139/సి), ఎం.జి రోడ్డు, సికింద్రాబాద్ - 500003. **(5) శ్రీమతి భారతి వ్యాస్ భర్త: స్వర్గీయ శ్రీ బైజు వ్యాస్**, ఇ.నం. 61-ఎ (కొత్త నం. 2-2-139/సి), ఎం.జి రోడ్డు, సికింద్రాబాద్ - 500003. **(6) శ్రీ కాశ్యప్ వ్యాస్, తండ్రి: స్వర్గీయ శ్రీ బైజు వ్యాస్**, ఇ.నం. 61-ఎ (కొత్త నం. 2-2-139/సి), ఎం.జి రోడ్డు, సికింద్రాబాద్ - 500003.

ఆస్తి/ఆస్తులను విక్రయించి రాబట్టుకొనవల్సిన బకాయి మొత్తాలు: 27.11.2016 నాటికి రూ. **42,24,98,355/- (రూపాయలు నలభై రెండు కోట్ల ఇరవై నాలుగు లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల యాభై ఐదు మాత్రమే)** + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥ వానితో పాటు 28.11.2016 నుండి వడ్డీ.

టైటిల్ డీడ్ హోల్డర్స్ పేర్లు:	ఆస్తి వివరణ	ఇ-వేలం తేది & సమయం	రిజర్వు ధర	పాల్గొనుటకు అభ్యర్థన పత్రం / KYC డాక్యుమెంట్లు/బయానా రుజువు వగైరా దాఖలు తేది & సమయం
1) శ్రీమతి భారతీ వ్యాస్, భర్త స్వర్గీయ బైజు వ్యాస్. 2) శ్రీ కార్తీక్ వ్యాస్ తండ్రి స్వర్గీయ బైజు. 3) శ్రీ కాశ్యప్ వ్యాస్ తండ్రి స్వర్గీయ బైజు వ్యాస్ 4) శ్రీ నిరంజన్ వ్యాస్ తండ్రి స్వర్గీయ శ్రీ చిరంజి వ్యాస్ 5) శ్రీ సురేష్ వ్యాస్ తండ్రి స్వర్గీయ శ్రీ చిరంజి వ్యాస్	(a) SRO సంగారెడ్డి వద్ద **నమోదైన డాక్యుమెంట్ నం.1314/1980 తేది: 11.07.1980** మరియు **రెక్టిఫికేషన్ డీడ్ నం.1714/1980 తేది: 08.08.1980** ప్రకారం శ్రీ బైజు వ్యాస్ తండ్రి శ్రీ చిరంజి వ్యాస్‌కు చెందిన ZP మెదక్, ముత్తంగి GP, సంగారెడ్డి తాలూకా, ముత్తంగి గ్రా॥ వద్దగల 0.60 హెక్టార్లకు సమానమైన 7260 చ.గ. లేదా ఎ.1.20 గుంటల విస్తీర్ణపు సర్వే నం.514/Aలో ఖాళీ భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** శ్రీమతి ఉమాదేవికి అమ్మిన సర్వే నం.514/Aకు చెందిన భూభాగం. **దక్షిణం:** విక్రయదారు ఆస్తి, **తూర్పు:** PESCOకు చెందిన సర్వే నం.514/Bలోని భూమి. **పడమర:** సర్వే నం.512లోని (ల్యాండ్ కన్వర్షన్ ప్రొసీడింగ్ నం. A2/3580/2015 తేది: 24.04.2015 ఆఫ్ RDO, సంగారెడ్డి) **(రిలీజ్ డీడ్ నం.1547/2016 తేది: 23.01.2016 ప్రకారం శ్రీమతి భారతీ వ్యాస్, శ్రీ కాశ్యప్ వ్యాస్, మరియు శ్రీ కార్తీక్ వ్యాస్‌లకు సంక్రమించింది)** (b) SRO సంగారెడ్డి వద్ద **నమోదైన డాక్యుమెంట్ నం.1250/1980 తేది: 30.06.1980** ప్రకారం **శ్రీ నిరంజన్ వ్యాస్ తండ్రి శ్రీ చిరంజి వ్యాస్**కు చెందిన ZP మెదక్, PS పటాన్‌చెరు, ముత్తంగి GP, సంగారెడ్డి తాలూకా, ముత్తంగి గ్రా॥ వద్దగల 0.60 హెక్టార్లకు సమానమైన 7260 చ.గ॥ లేదా ఎ.1.20 గుంటల విస్తీర్ణం. సర్వే నం.514/A ఖాతా భూమి మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** ముంబాయి హైవేరోడ్, **దక్షిణం:** విక్రయదారు ఆస్తి, **పశ్చిమం:** సర్వే నం.514లోని భూమి, **తూర్పు:** సర్వే నం.513లోని **(ల్యాండ్ కన్వర్షన్ ప్రొసీడింగ్ నం. A2/3581/2015 తేది: 24.04.2015 ఆఫ్ RDO,** సంగారెడ్డి). (c) SRO సంగారెడ్డి వద్ద **నమోదైన డాక్యుమెంట్ నం.1285/1980 తేది: 04.07.1980** ప్రకారం **శ్రీమతి ఉమాదేవి భర్త శ్రీ చిరంజి వ్యాస్**కు చెందిన ZP మెదక్, PS పటాన్‌చెరు, ముత్తంగి GP, సంగారెడ్డి తాలూకా ముత్తంగి గ్రామం వద్దగల 0.60 హెక్టార్లకు సమానమైన 7260 చ.గ. లేదా ఎ.1.20 గుంటల విస్తీర్ణపు సర్వే నం.514/Aలో ఖాళీ భూమి మొత్తం, **సరిహద్దులు: ఉత్తరం:** శ్రీ నిరంజన్ వ్యాస్‌కు అమ్మిన సర్వే నం.514/A భూభాగం, **దక్షిణం:** విక్రయదారు ఆస్తి, **తూర్పు:** PESCOకు చెందిన సర్వే నం.514/Bలోని భూమి, **పడమర:** సర్వే నం.513లోని భూమి. (ల్యాండ్ కన్వర్షన్ ప్రొసీడింగ్ నం. A2/3582/2015 తేది: 24.04.2015 ఆఫ్ RDO, సంగారెడ్డి) **(రిలీజ్ డీడ్ నం.1547/2016 తేది: 23.01.2016 ప్రకారం శ్రీ సురేష్ వ్యాస్, శ్రీ నిరంజన్ వ్యాస్, శ్రీమతి భారతీ వ్యాస్, శ్రీ కాశ్యప్ వ్యాస్ మరియు శ్రీ కార్తీక్ వ్యాస్‌లకు సంక్రమించింది)** (d) SRO సంగారెడ్డి వద్ద **నమోదైన డాక్యుమెంట్ నం.1597/1980 తేది: 30.07.1980** ప్రకారం **శ్రీ సురేష్ వ్యాస్**కు చెందిన ZP మెదక్, PS పటాన్‌చెరు, ముత్తంగి GP, సంగారెడ్డి తాలూకా, ముత్తంగి గ్రా॥ వద్దగల 0.06 హెక్టార్లకు సమానమైన 7260 గం. లేదా ఎ.1.20 గుంటల విస్తీర్ణంగల సర్వే నం.514/A లోని ఖాళీ భూమి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** స్వర్గీయ శ్రీ బైజు వ్యాస్‌కు అమ్మిన సర్వే నం.514/Aకు చెందిన భూభాగం, **దక్షిణం:** విక్రయదారు ఆస్తి, **తూర్పు:** PESCOకు చెందిన సర్వే నం.514/Bలోని భూమి, **పడమర:** సర్వే నం.513లోని భూమి. **(ల్యాండ్ కన్వర్షన్ ప్రొసీడింగ్ నం. A2/3583/2015 తేది: 24.04.2015 ఆఫ్ RDO, సంగారెడ్డి)** (e) SRO సంగారెడ్డి వద్ద **నమోదైన డాక్యుమెంట్ నం.1712/1980 తేది: 08.08.1980** ప్రకారం నమోదైన **శ్రీ చిరంజి వ్యాస్**కు చెందిన ZP మెదక్, PS పటాన్‌చెరు, ముత్తంగి GP, సంగారెడ్డి తాలూకా, ముత్తంగి గ్రా॥ వద్దగల $0.31^1/_2$ హెక్టార్లకు సమానమైన 3811.5 చ.గ. లేదా ఎ.31.5 గుంటల విస్తీర్ణపు సర్వే నం.514/Aలోని ఖాళీ భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** శ్రీ సురేష్ కుమార్ వ్యాస్‌కు అమ్మిన సర్వే నం.514/A భూభాగము, **దక్షిణం:** సర్వే నం.462లోని భూమి, **పడమర:** సర్వే నం.512లోని భూమి, **తూర్పు:** PESCOకు చెందిన సర్వే నం.514/Bలోని భూమి. **(ల్యాండ్ కన్వర్షన్ ప్రొసీడింగ్ నం. A2/3584/2015 తేది: 24.04.2015 ఆఫ్ RDO, సంగారెడ్డి) (రిలీజ్ డీడ్ నం.1546/2016 తేది: 23.01.2016 ప్రకారం శ్రీ సురేష్ వ్యాస్, శ్రీ నిరంజన్ వ్యాస్, శ్రీమతి భారతీ వ్యాస్, శ్రీ కాశ్యప్ వ్యాస్ మరియు శ్రీ కార్తీక్ వ్యాస్‌లకు సంక్రమించింది)**	తేది: **08.09.2017** సమయం: **60 నిమిషాలు మ.12.00 గం. నుండి మ.1.00 గం.వరకు ప్రతి దానికి 5 నిమిషాల అపరిమిత విస్తరణలతో**	రిజర్వు ధర: **రూ.20,06,00,000/-** ఇంత కంటె తక్కువగా ఆస్తి విక్రయించబడదు. బయానా (EMD) రిజర్వు ధరలో 10% అనగా **రూ.2,00,60,000/-** బిడ్ పెరుగుదల మొత్తం **రూ.1,00,000/-**	**06.09.2017న లేదా ఆలోగా సా.05.00 గం.**

ఆస్తి తనిఖి తేది & సమయం: 28.08.2017 నుండి 03.09.2017 ఉ.11.00 నుండి సా.5.00 గం.వరకు

ఇ-వేలం నియమ నిబంధనలు క్రింది విధంగా ఉన్నవి :

1) ఇ-వేలం **"ఎక్కడ ఎలా ఉన్నది అలా"** మరియు **"ఏది ఉంటే అదే ప్రాతిపదిక"**పై మరియు **"ఆన్‌లైన్"**లో నిర్వహించబడును. బ్యాంకు ఆమోదిత సర్వీసు ప్రొవైడర్ **M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** ప్లాట్ నం.301, 1వ అంతస్తు, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, గుర్గావ్, హర్యానా-122015 ద్వారా వెబ్ పోర్టల్ **(https://www.bankeauctions.com)** మరియు సపోర్ట్ ఇ.మెయిల్: **support@bankeauctions.com** వద్ద నిర్వహించబడును. ఆన్‌లైన్ **ఇ-వేలం** బిడ్ ఫారం, డిక్లరేషన్ ఆన్‌లైన్ వేలం అమ్మకం సాధారణ నియమనిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (వెబ్‌సైట్ల చిరునామా) వెబ్‌సైట్లు: **(a) https://www.bankeauctions.com (b) https://tenders.gov.in (c) https://www.sbi.co.in**లలో లభించును.
2) అధీకృత అధికారికి తెలిసిన సమాచారం & పరిజ్ఞానం మేరకు ఆస్తులపై ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు, అయితే వారి బిడ్ దాఖలు చేయుటకు ముందు, ఆస్తిపై ప్రభావితం చూపే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు మరియు వేలమునకు ఉంచిన ఆస్తుల తాకట్టు రుణభారాలు, ఆస్తుల టైటిల్‌కు సంబంధించి వారి సొంత విచారణలు కాగోరు బిడ్డర్లు చేసుకొనవలసి ఉంటుంది. **ఇ-వేలం** ప్రకటన బ్యాంక్ తరఫున ఎటువంటి నిబద్ధత మరియు ప్రాతినిధ్యం కలిగి ఉండదు మరియు కలిగియున్నట్లుగా భావించరాదు. బ్యాంక్‌కి తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు భవిష్యత్ తాకట్టు రుణభారాలన్నింటితో ఆస్తి విక్రయించబడుతుంది. ఏదేని మూడవ పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏవిధంగా అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు.
3) కాగోరు కొనుగోలుదారులు/బిడ్డర్లు **బయానా** మొత్తమును **అకౌంట్ నం: 35754829917,** (ఖాతా పేరు) "SBI EMDs O/a E- Auction Account" (లబ్దిదారు పేరు) : **స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ-II, స్టేట్ బ్యాంక్ ఇండియా అకౌంట్ (M/s. అల్యూమినియం ఇండియా), IFSC కోడ్ : SBIN0018359**లో NEFT/RTGS ద్వారా గాని లేదా ఏదైనా జాతీయ లేదా షెడ్యూల్డ్ బ్యాంక్‌పై తీసిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ-II, హైదరాబాద్, కాచిగూడ, హైదరాబాద్** పేరున తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో గాని చెల్లించాల్సిందిగా కోరబడుచున్నారు.
4) బిడ్డర్లు చెల్లుబాటులో గల ఇ-మెయిల్ ID {సంబంధిత సమాచారం అంతా మరియు **M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గుర్గావ్, హర్యానా**-122015 (విక్రయదారు పేరు)చే ID & పాస్‌వర్డ్ కేటాయింపు కొరకు కాగోరు బిడ్డరు కొరకు ఇ-మెయిల్ ID తప్పనిసరిగా అవసరం, ఇ-మెయిల్ ద్వారా పంపడం సులభతరంగా ఉంటుంది} కలిగి ఉండవలెను.
5) కాగోరు బిడ్డరు ఇ-వేలంలో పాల్గొనుట కొరకు అభ్యర్థన లెటర్‌తో పాటు UTR నంబర్, బిడ్డరు యొక్క సెల్ఫ్ అటెస్టెడ్ కాపీలు (i) గుర్తింపు రుజువు (KYC) అనగా ఓటర్ ID కార్డ్/ డ్రైవింగ్ లైసెన్స్ / పాస్‌పోర్ట్ వగైరా, (ii) సమాచారం కొరకు ప్రస్తుత చిరునామా రుజువు (iii) బిడ్డరు పాన్ కార్డ్, (iv) చెల్లుబాటులోగల ఇ-మెయిల్ ID, (v) బిడ్డరు యొక్క సంప్రదించాల్సిన నంబరు (మొబైల్/ల్యాండ్‌లైన్) మొ.వి అధీకృత అధికారి, **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ-II, హైదరాబాద్, డి.నం.3-4-1013/ఎ,1వ అంతస్తు, CAC, TSRTC బస్ స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్-500027** వారికి **06.09.2017న సా.5.00 గం.కు లేదా ఆలోగా** బయానా డిపాజిట్ కొరకు రుజువు దాఖలు చేయాలి. ఈ డాక్యుమెంట్ల ఒరిజినల్ స్కాన్డ్ కాపీలు కూడా అధీకృత అధికారి ఇ-మెయిల్ Id కి దాఖలు చేయాలి.
6) పోర్టల్: **support@bankeauctions.com**పై ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ-II, (హైదరాబాద్)**చే అర్హతగల బిడ్డర్ల పేర్లు గుర్తించబడును. అర్హతగల బిడ్డర్ల PAN పరిశీలన తరువాత **M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** ప్లాట్ నం. 301, 1వ అంతస్తు , ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, గుర్గావ్, హర్యాన -122015 యూజర్ ID & పాస్‌వర్డ్ ఏర్పాటు చేస్తుంది.
7) బిడ్ దాఖలు చేయుటకు ముందు ఆస్తి గురించి తాము తనిఖీ చేసుకుని సంతృప్తి చెందాల్సిన బాధ్యత ఆసక్తి గల బిడ్డర్లకు ఉంటుంది.
8) బిడ్డర్ల మధ్యన అంతర్గత బిడ్డింగ్ ద్వారా ఒక్కో ఆస్తికి ఎదురుగా తెలిపిన షెడ్యూల్ తేది&సమయమునకు సరిగ్గా పై ఆస్తుల ఇ-వేలం/బిడ్డింగ్ నిర్వహించబడును. ఒక్కో ఆస్తికి ఎదురుగా ఉన్న "**బిడ్ పెంపుదల మొత్తం**" కాలమ్ క్రింద తెలిపిన మొత్తం గుణాంకాలలో వారి ఆఫర్‌ను బిడ్డరు పెంచుకొనవలసి ఉంటుంది. **ఇ-వేలం** ముగింపు సమయంలో ఆఖరి 5 నిముషాలలో బిడ్ వేసిన సందర్భంలో, ముగింపు సమయం ఆటోమెటిక్‌గా 5 నిముషాలు పొడిగించబడుతుంది. **ఇ-వేలం** ప్రక్రియ ముగింపున అత్యధిక బిడ్ మొత్తం (రిజర్వు ధరకు తక్కువ కాకుండా) దాఖలు చేసినట్టి బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడతారు, అందుకు సంబంధించిన సమాచారమును ఎలక్ట్రానిక్ విధానం ద్వారా తెలియజేస్తారు, అది అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఆమోదానికి లోబడి ఉంటుంది.
9) గెలుపొందిన బిడ్డరు బయానా (EMD) అమ్మకం ప్రతిఫలంలో భాగంగా ఉంచబడుతుంది. **గెలుపొందని బిడ్డర్ల బయానా వాపసు చేయబడుతుంది. బయానాకు ఎటువంటి వడ్డీ చెల్లించబడదు. గెలుపొందిన బిడ్డరు అమ్మకం ధరలో 25%ను అధీకృత అధికారిచే బిడ్ ధర అంగీకరించిన వెంటనే చెల్లించాలి మరియు అమ్మకం ధరలో మిగిలిన మొత్తం అమ్మకం యొక్క 15వ రోజున లేదా ఆలోగా లేదా అధీకృత అధికారి విచక్షణ మేరకు వ్రాత పూర్వకంగా మరియు ఒంటరిగా ఒప్పుకున్నట్టి సదరు పొడిగించబడిన కాలంలోగా చెల్లించాలి. గెలుపొందిన బిడ్డరు మొత్తం చెల్లింపులో విఫలమైతే, ఇప్పటికే డిపాజిట్ చేసిన మొత్తం డబ్బు జప్తు చేసుకొనబడుతుంది. ఆస్తి తిరిగి వేలం వేయబడుతుంది, విఫలమైన బిడ్డరు ఆస్తి/మొత్తమునకు సంబంధించి ఎటువంటి క్లెయిం/హక్కు కలిగి ఉండరు.**
10) కాగోరు అర్హతగల బిడ్డర్లు **ఇ-వేలం తేదీ**నకు ముందు **M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** ప్లాట్ నం. 301,1వ అంతస్తు, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, గుర్గావ్, హర్యానా- 122015 నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును. అధీకృత అధికారి/బ్యాంక్ కానీ లేదా **M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** కానీ ఇ-వేలం కార్యక్రమంలో విజయవంతంగా పాల్గొనుట కొరకు ఏదేని ఇంటర్నెట్ నెట్‌వర్క్ సమస్య/ విద్యుత్ అంతరాయం/ ఏదేని ఇతర సాంకేతిక తప్పిదాలకు/ వైఫల్యాలు వగైరాలకు ఎటువంటి బాధ్యత వహించరు. అటువంటి ఆకస్మిక పరిస్థితులను నివారించుటకు గాను ఆసక్తిగల బిడ్డర్లు సరైన పవర్ బ్యాకప్ మొ.వి కలిగిన సాంకేతికంగా ఉత్తమ ఎక్విప్‌మెంట్ గలవి వారు ఉంచుకోవలసిందిగా కోరబడుచున్నది.
11) వర్తించు స్టాంప్ డ్యూటీలు/అదనపు స్టాంప్ డ్యూటీ/బదిలీ చార్జీలు, ఫీజులు VAT మరియు ఇతర ప్రభుత్వ పన్నులు వగైరా మరియు ఎవరికైనా చెందిన అన్ని చట్టబద్ధమైన/చట్టబద్ధం కానీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ చార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలుదారుడే భరించాలి.
12) అధీకృత అధికారి/బ్యాంక్ అత్యధిక ఆఫర్‌ను అంగీకరించుటకు కట్టుబడి ఉండరు మరియు ఎటువంటి కారణం తెలియజేయకుండా ఏదశలోనైనా వేలం ప్రొసీడింగ్స్ నుండి, దానిలోని భాగాన్ని లేదా ఏదేని ఆస్తి ఉపసంహరించుకొనుట లేదా ఇ-వేలం నిలిపి వేయు/వాయిదా వేయు/రద్దు చేయు లేదా ఏదేని లేదా అన్ని ఆఫర్లను అంగీకరించు లేదా తిరస్కరించు పూర్తి హక్కులను కలిగియున్నారు.
13) కొనుగోలుదారు(లు)/ దరఖాస్తుదారు(ల) పేరు మీద మాత్రమే అమ్మకం సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది, అవి ఏదేని ఇతర పేరు(ల) మీద జారీ చేయబడవు.
14) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశపరచిన నియమాలు/నిబంధనలకు లోబడి అమ్మకం ఉంటుంది.
15) **తనిఖీ మరియు ఏదేని స్పష్టీకరణల కొరకు కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారిని ఫోన్ నం.040-23147100పై లేదా బ్యాంక్ ఆమోదిత రిజొల్యూషన్ ఏజెంట్ M/s. గుడ్‌విల్ అసోసియేట్స్, సెల్ నం.9949901281 లేదా 9392646293**పై సంప్రదించవచ్చును. బ్యాంకు ఆమోదిత **సర్వీస్ ప్రొవైడర్: M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** గుర్గావ్, హర్యానా సెల్ నం.లు.**7291981124/1125/1126** హెల్ప్‌లైన్ నం.లు.**91-124-4302/020/21/22/23/24.** మరియు శ్రీ BM గాంధీ హైదరాబాద్ వారిని **9700333933**పై కూడా సంప్రదించగలరు.

తేది : 19.08.2017, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAMB-II, హైదరాబాద్

సిద్దిపేట

బాలాజీ	లై
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

సినిమాలు

దుబ్బాక

శ్రీనివాస	జయ జానకి నాయక

చేర్యాల

బాలాజీ	లై



మల్లన్న ఆలయంలో భక్త జన సందోహం



మల్లన్నకు పట్నంవేసి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

చేర్యాల: కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయ సందర్శనార్థం భక్తులు ఆదివారం అధిక సంఖ్యలో తరలివచ్చారు. శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో పొరుగు జిల్లాలకు భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మల్లన్నకు భక్తి ప్రపత్తులతో బోనం నివేదించి పట్నాలు వేశారు. పసుపు, కుంకుమలతో ఒడి బియ్యం అందించి వేడుకున్నారు. గంగరేగు చెట్టుకు ముడుపులు కట్టి తమ కోరికలు తీర్చమని వేడుకున్నారు. ఎల్లమ్మ తల్లికి బోనం నివేదించి తమను చల్లగా చూడాలని కోరుకున్నారు. భక్తులు నిర్వహించిన ఆర్జితసేవలు, ప్రసాద విక్రయాలు, వసతిగదుల అద్దె ద్వారా సుమారు రూ.3లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయవర్గాలు తెలిపాయి.

వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతాం

• సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ రాములు



సాక్షర భారత్ పరీక్ష రాస్తున్న వయోజనులు

మిరుదొడ్డి: సాక్షర భారత్ కేంద్రాల్లో నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతామని మండల కో ఆర్డినేటర్ రాములు అన్నారు. ఆదివారం మిరుదొడ్డిలో సాక్షర భారత్ ఆధ్వర్యంలో ఎన్ఐవోఎస్ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ కో ఆర్డినేటర్లు నర్సింలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

నంగునూరులో ఘనంగా పోచమ్మ బోనాలు

• అంబరాన్నంటిన సంబురాలు



నర్మెటలో బోనాల ఊరేగింపు

నంగునూరు: నంగునూరు మండలం నర్మేట గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ ఊరేగింపులో సర్పంచ్ నాయిని ఎల్లవ్వ, నాయకులు నాయిని రవీందర్, ఎంపీటీసీ పుష్పలీల, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

చేర్యాల టౌన్: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఆదివారం చేర్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలాధ్యక్షుడు కొమ్ము రవి అధ్యక్షతన అంగడి బజారులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర కన్వీనర్ ముస్త్యాల కిష్టయ్య, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వకులాభరణం నర్సయ్య పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ సేవలను కొనియాడారు. 18సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు అయిత శ్రీనివాస్, ఆది శ్రీనివాస్, కూరపాటి మధుసూధన్, నాగుల వెంకటేశం, చెవిటి లింగం, ఆడెపు నరేందర్, ముస్త్యాల యాదగిరి, కాటం శ్రీనివాస్, ఎలుగల రాజు, జిల్లా రాజేశం, భూమిగారి జనార్దన్, ఒగ్గు మల్లేశం, తుమ్మలపల్లి సంజీవులు, కూరెళ్ల యాదగిరి, పచ్చిమడ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో

చేర్యాల: కొమురవెల్లి మండల కాంగ్రెస్ నాయకుడు నాగమల్ల శ్రీనివాస్ రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి రాజీవ్‌గాంధీ పాటుపడ్డారని శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు బుడిగె గురవయ్య, మాంకాల సతీశ్, మ్యాకల యాదగిరి, సార్ల లింగం, బుడిగె రమేశ్, మల్లం బాలయ్య, వెంకట్‌రెడ్డి, శేఖర్, పొట్ట చెరురు మల్లేశం, నాగరాజు, రవి, కొయ్యడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.





చేర్యాలలో, కొమురవెల్లిలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మిరుదొడ్డిలో

మిరుదొడ్డి: మిరుదొడ్డిలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 73వ జయంతిని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నై భూపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు సుతారి నర్సింలు, నాయకులు అంజిరెడ్డి, అంజాగౌడ్, అంజయ్య, పర్షరాములు, కిష్టాగౌడ్, రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మిరుదొడ్డిలో నివాళులర్పిస్తున్న నాయకులు

కుంటను తలపిస్తున్న చేర్యాల రహదారి

• ప్రమాదాల బారిన ప్రయాణికులు

• పట్టించుకోని అధికారులు

చేర్యాల: చేర్యాల పట్టణంలోని బస్టాండు నుంచి మార్కెట్‌యార్డు వరకు జనగామ-సిద్దిపేట ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటుకై తవ్విన గుంతలతోపాటు, రోడ్డుపై గతంలో ఏర్పడిన గుంతలను నాణ్యతా, ప్రమాణాలతో పూడ్చకపోవడంతో కంకర తేలుతుంది. ఈ గుంతల కారణంగా ఈ దారి వెంబడి పయణించే వందలాది వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాలు జరిగిన సందర్భాలూ ఉన్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా ఆ గుంతల్లో చేరడంతో ప్రయాణానికి ఆటంకం కలుగుతోంది. కాగా, గతంలో చేపట్టిన మరమ్మతులో అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టరు నాణ్యతా ప్రమాణాలు పాటించని కారణంగానే గుంతలు తిరిగి ఏర్పడుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మంత్రులు వచ్చినపుడు మాత్రమే నామమాత్రంగా గుంతల ను పూడ్చుతున్నా, రెండుమూడు రోజులకే తిరిగి యథాస్థితికి చేరుకుంటున్నాయి. ఈ విషయమై ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి నాణ్యతా, ప్రమాణాలతో రోడ్డు మరమ్మతు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.





చేర్యాల ఎస్‌బీఐ సమీపంలో దెబ్బతిన్న రోడ్డు , గుంతల్లో నిలిచిన వర్షపు నీరు

పందుల పెంపకానికి ప్రభుత్వ సహకారం

• ఎరుకల సంఘం

రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వనం రమేష్

దుబ్బాక: తెల్ల పందుల పెంపకానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారమందిస్తున్నదని ఎరుకల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వనం రమేష్ అన్నారు. ఆదివారం దుబ్బాకలో మండలంలోని ఎరుకలకు తెల్ల పందుల పెంపకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు ఎరుకలకు అందాలంటే మండలాలవారిగా సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తెల్ల పందుల పెంపకానికి అనుమతినిచ్చిన సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌యాదవ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్, అశోక్, కనకరాజు, రాజవ్వ, యాదగిరి, కనకయ్య, ముత్తయ్య, నీరజ, యాదమ్మ, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాకలో తెల్ల పందుల అవగాహన సదస్సులో పాల్గొన్న ఎరుకల కులస్తులు

రేపటి నుంచి క్రీడాకారుల ఎంపిక

చేర్యాల: ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 22, 23న ముస్త్యాల మోడల్ స్కూల్లో మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక చేపట్టనున్నట్లు ఎంఈవో జి.రాములు తెలిపారు. ఈ మేరకు ఆది వారం మండలంలోని ముస్త్యాల మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 22న అండర్-14 విభాగంలో, 23న అండర్-17 విభాగంలో కబడ్డీ, ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపికచేయనున్నట్లు తెలిపారు.

మిరుదొడ్డి రెడ్డి సంఘం నూతన కమిటీ ఎన్నిక

మిరుదొడ్డి: మిరుదొడ్డి మండల రెడ్డి సంఘం నూతన అధ్యక్షుడిగా మజ్జిగ నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వల్లకొండ సంజీవరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



నర్సింహారెడ్డి, సంజీవరెడ్డి

జగ్గారెడ్డిని విమర్శించే స్థాయి ఫారూఖ్‌కు లేదు

- ఉమ్మడి జిల్లా డీసీసీ కార్యదర్శి అత్తు ఇమామ్

సిద్దిపేట కల్చరల్: ఏ ఎండకాగొడుగు పట్టి పదవులు పొంది లబ్ధిపొందుతున్న ఫారుఖ్ హుస్సేన్‌కు ప్రజలకిచ్చిన హామీ నెరవేర్చడం కోసం పాటుపడే జగ్గారెడ్డిని విమర్శించే స్థాయి లేదని ఉమ్మడి జిల్లా డీసీసీ కార్యదర్శి ఎండీ అత్తూఇమామ్ విమర్శించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఇమామ్ విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దండతో పదవులు అనుభవించి ఇప్పుడు విమర్శించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ గుర్తించబట్టే ఈ స్థాయికి చేరావన్న విషయాన్ని ఆత్మవిమర్శ చేసుకోవాలని ఫారూఖ్‌హుస్సేన్‌కు హితవు పలికారు. సమావేశంలో వంగరి నాగరాజు, వాహబ్, అమిర్ సోహైల్, ఫాహద్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అత్తుఇమామ్, చిన్నకోడూరులో విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

టీఆర్ఎస్‌లో నీ స్థాయి ఏంటో తెలుసుకో

చిన్నకోడూరు: రాజకీయ ఓనమాలు నేర్పిన కాంగ్రెస్‌ను, జగ్గారెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్సీ ఫారుఖ్‌హుస్సేన్‌కు లేదని కాంగ్రెస్ నాయకులు జంగిటి శ్రీనివాస్ విమర్శించారు. టీఆర్ఎస్ పార్టీలో ఫారుఖ్ హుస్సేన్ స్థాయి ఏమిటో తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఆదివారం చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. రాజకీయ భవిష్యత్తునిచ్చిన కాంగ్రెస్‌ను విమర్శించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆయనవెంట నాయకులు చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, ముద్దం లక్ష్మి, నర్సవ్వ, ఎల్లవ్వ తదితరులున్నారు.

జీపీ నిధుల దుర్వినియోగంపై విచారణ

- సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు నోటీసులు



అధికారులు జారీ చేసిన నోటీసులను చూపుతున్న వార్డు సభ్యులు

సిద్దిపేట రూరల్: మండలంలోని తడ్కపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం బాల్‌నర్సయ్య నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఇటీవల గ్రామ వార్డు సభ్యులు మూకుమ్మడిగా రాజీనామ పత్రాలను సిద్దిపేట మండల ఈవోఆర్డీకి సమర్పించిన విషయం తెలిసిందే. గ్రామాభివృద్ధికి నిధుల మంజూరుకు, మంజూరైన నిధుల వినియోగంపై వార్డు సభ్యుల సంతకాలు ఫోర్జరి చేస్తూ లేఅవుట్స్, పౌల్ట్రీఫాంల ఏర్పాటుకు అనుమతులివ్వడం వంటి అంశాలను మంత్రి హరీశ్‌రావుకు వివరించారు. దీంతో గ్రామంలో అధికారులు పర్యటించి విచారణ చేపట్టాలని మంత్రి అదేశించండంతో విచారణ అధికారిగా ఈవోఆర్డీ వేదవతిని నియమిస్తూ ఎంపీడీవో సమ్మిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం గ్రామంలో విచారణ చేపడుతున్నట్లు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు, ఈవోఆర్డీ నోటీసులు జారీ చేశారు.

'బాలవికాస' ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సిద్దిపేట రూరల్: సిద్దిపేట మండలం లక్ష్మిదేవిపల్లిలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ ఫనీందర్‌రెడ్డి రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్ది ఎల్లవ్వ, ఎంపీటీసీ దండు రాజు, అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు పెద్ది భిక్షపతి, బాల వికాస సంస్థ కో ఆర్డినేటర్ మాశం శంకర్, డీఏలు శ్రావన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

'విద్యారంగంపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం'

సిద్దిపేట టౌన్: విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సిద్దిపేటలో పీడీఎస్‌యూ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేజీ నుంచి పీజీ ఉచిత విద్య అమలుకు నోచకుకోలేదన్నారు. ప్రభుత్వ ఖాళీలను భర్తీచేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, పవన్, హరీష్, మదుర, శ్రీకాంత్, కిశోర్, వెంకటేశ్ తిరుపతి పాల్గొన్నారు.

'సభను జయప్రదం చేయాలి'

సిద్దిపేట టౌన్: ఈ నెల 23న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే భవన నిర్మాణ కార్మిక సంఘం 14వ వార్షికోత్సవ సమావేశాన్ని విజయవం తం చేయాలని శ్రీ ఆంజనేయ సుతారి సెంట్రింగ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్ర భిక్షపతి, నాయకు లు లక్ష్మణ్, అశోక్, మిట్టపల్లి మల్లయ్య, మాణిక్యం కోరారు.

సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు

సిద్దిపేట మునిసిపాలిటీ: రైతు బాంధవుడైన సీఎం కేసీఆర్‌కు అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డు దక్కడం రాష్ట్ర రైతులు గర్వించదగ్గ విషయ మని తెలంగాణ రైతు రక్షణ సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మారెడ్డి రాంలింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భూపతిరెడ్డి, సామల రాజేశం ఒక ప్రకటనలో అన్నారు.

'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' ఇళ్లు

లబ్ధిదారుల గృహాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రమణాచారి

సిద్దిపేట మున్సిపాలిటీ: ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం కింద పట్టణ పరిధిలో ఎంపికైన లబ్ధిదారుల గృహాల పరిశీలన కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. మొదట 25వ వార్డులో మున్సిపల్ కమిషనర్ కేవీ రమణాచారి, స్థానిక కౌన్సిలర్ ప్రమీలతో కలిసి ఎంపికైన లబ్ధిదారుల గృహాలను స్వయంగా పరిశీలించారు. పట్టణ పరిధిలో పక్కా ఇల్లులేని వారి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎమ్ఎవై కింద దాదాపు వెయ్యి మంది లబ్ధిదారులు అర్హులుగా గుర్తించినట్లు రమణాచారీ తెలిపారు. ఈ పథకం కింద లబ్ధిదారునికి ఒక్కో యూనిట్‌కు లక్షా50 వేల రూపాయలను పూర్తి సబ్సిడీ కింద చెల్లించనున్నట్లు తెలిపారు. కాగా, 30 చ.మీ విస్తీర్ణం దాటకుండా పాత ఇళ్లను పునరుద్ధరించుకోవడం లేదా అదనపు గదుల నిర్మాణం చేసుకోవచ్చునని సూచించారు.



లబ్ధిదారుడి గృహాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రమణాచారి

కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి

సిద్దిపేట కల్చరల్: రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గాడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 73వ జయంతిని నిర్వహించారు. సిద్దిపేట పొన్నాల చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీచేశారు. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ దేశానికి ఎనలేని సేవ చేశారన్నారు. యువత రాజకీయంలోకి రావడానికి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ బండారి రమేష్‌గౌడ్, అసెంబ్లీ కో ఆర్డినేటర్ వడితం కిరణ్‌కుమార్, పుట్ల రాజు, ప్రశాంత్, శ్రీనుగౌడ్, చందు, రాజు, మల్లేశం, కమలాకర్, శేఖర్, కనకచారి, అనిల్, భిక్షపతి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

పక్కా ప్రణాళికతో ఉద్యోగ ఖాళీలు భర్తీ

- వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రవి డిమాండ్



విలేకరులతో మాట్లాడుతున్న కొమ్ము ఉమేష్‌యాదవ్

సిద్దిపేట మున్సిపాలిటీ: ఉద్యోగాల భర్తీని పక్కా ప్రణాళికతో చేయాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, ఎటువంటి అవరోధాలు, అడ్డంకులు లేకుండా నోటిఫికేషన్‌లు జారీ అయ్యేలా ప్రభుత్వం చూడాలన్నారు. సీఎం ప్రకటించిన లక్ష ఉద్యోగాల భర్తీకి న్యాయపరమైన చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము రాజు యాదవ్, పట్టణాధ్యక్షుడు దరిపల్లి భిక్షపతి, నాయకులు స్వామియాదవ్, కుమార్, రాజశేఖర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాజనర్సింహాను కలిసిన సర్పంచ్ యాదగిరి

నంగునూరు: సిద్దిపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నియామకమైన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, నంగునూరు సర్పంచ్ దేవులపల్లి యాదగిరి, మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహాను ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా యాదగిరిని రాజనర్సింహా శాలువాతో సన్మానించారు. సర్పంచుల హక్కులను ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తున్నదని యాదగిరి ఆరోపించారు. నాయకులు జంగిటి శ్రీనివాస్, అనరాజుల నాగరాజు, ఎక్కరాజు, ప్రశాంత్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు రాజనర్సింహాను కలిసిన వారిలో ఉన్నారు.



ఉత్సాహంగా.. ఉల్లాసంగా వనభోజనాలు

ఆటాపాటలతో సందడి

హుస్నాబాద్: ఆర్యవైశ్య సంఘం, గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. ఆటపాటలతో సందడి చేశారు. అంతకుముందు గోమాతకు పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు రాజు, కిరాణా వర్తక సంఘం పట్టణ అధ్యక్షుడు బాలకిష్టయ్య, నాయకులు రవీందర్, సతీష్, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.





గోమాతకు పూజలు చేస్తున్న మహిళలు, ఆటల పోటీల్లో జనం

వనభోజనాలకు తరలిన మర్మాముల ప్రజలు

మద్దూరు: శ్రావణమాసం ఆఖరి వారాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని మర్మాముల గ్రామ ప్రజలు వనభోజనాలకు తరలివెళ్లారు. ఆటపాటలతో సందడిగా గడిపారు. బంధువులరాకతో గ్రామంలో సందడి నెలకొంది. గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు. జాలపల్లి, రేబర్తి గ్రామాల్లో పోచమ్మతల్లికి బోనాలు సమర్పించారు. పిల్లాపాపలను చల్లంగ చూ డాలని, పాడి పంటలు బాగుండాలని వేడుకున్నారు.

కిటకిటలాడిన బెజ్జంకి గుట్ట

బెజ్జంకి: శ్రావణ మాసం చివరి రోజు మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులతో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకుని గుట్ట పరిసర ప్రాంతాల్లో వనభోజనాలు చేశారు. సోమవారం అమావాస్య కావడంతో ఆదివారం రోజే భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నట్లు అర్చకులు తెలిపారు.

తీజ్ ఉత్సవాలకు మంత్రి హరీశ్‌రావుకు ఆహ్వానం

హుస్నాబాద్: ఈ నెల 24వ తేదీ హుస్నాబాద్‌లో నిర్వహించనున్న తీజ్ ఉత్సవాలకు మంత్రి హరీశ్‌రావును ఆహ్వానించినట్లు ఎంపీపీ భూక్య మంగ తెలిపారు. ఆదివారం మంత్రిని కలసి తీజ్ వేడుకలకు రావాలని కోరినట్లు తెలిపారు. హరీశ్‌రావుతోపాటు ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు.



హరీశ్‌రావుతో ఎంపీపీ

టీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి చెక్కు అందజేత



బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

బెజ్జంకి: మండలంలోని తోటపల్లికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త ఓదయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి టీఆర్ఎస్ సభ్యత్వ బీమా పథకం కింద మంజూరయిన రూ. 2లక్షల చెక్కును ఆదివారం తోటపల్లి స్టేజీ వద్ద ఆర్థిక శాఖ మంత్రి ఈటేల రాజేందర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శరత్‌రావు, ఎంపీపీ దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ శోభ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు నర్సింగారావు, శ్రీనివాస్ గుప్తా, మల్లేశం పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ



పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రాజశేఖర్

హుస్నాబాద్: నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఆదివారం పట్టణంలోని వాసవీ క్లాత్ షోరూం నిర్వాహకులు దుప్పట్లు పంపిణీ చేశారు. వంద మంది కార్మికులకు వెంకటకిష్టం స్మారకార్థం దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు బాలకిష్టయ్య, వస్త్ర సంఘం అధ్యక్షుడు రాజయ్య, వాసవీ క్లాత్ షోరూం యజమాని రాజశేఖర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

బెజ్జంకి: బాల వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుకిరువైపులా ఉన్న ముళ్లపొదలను తొలగించారు. వీధులను శుభ్రం చేశారు. అనంతరం బోరు బావికి మరమ్మతులు చేయించారు. సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు, కారోబార్ అశోక్, శ్రీనివాస్, కనకయ్య, భాస్కర్, శంకర్, నవీన్, అమర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ముళ్లపొదలను తొలగిస్తున్న సర్పంచ్

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

హుస్నాబాద్: దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని హుస్నాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మాజీ ఎంపీపీ వెంకట్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సత్యనారాయణ, ఎండి హసన్, లింగారెడ్డి, శ్రీనివాస్, నవీన్, రవీందర్, అయూబ్ పాషా, సంపత్, బీ శ్రీనివాస్, హరిబాబు, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హరితహారం మొక్కలను సంరక్షించాలి

జడ్పీటీసీ శరత్‌రావు

బెజ్జంకి: హరితహారంలో నామమాత్రంగా మొక్కలు నాటకుండా భావితరాలకు ఉపయోగపడేలా బాధ్యతాయుతంగా మొక్కల పెంపకం చేపట్టాలని జడ్పీటీసీ శరత్‌రావు అన్నారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో హరితహారంలో భాగంగా ఆదివారం ఎంపీపీ దామోదర్, ఎస్ఐ అభిలాష్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కలలుగన్న ఆకుపచ్చ తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ శంకరయ్య, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గుప్తా, నర్సింగారావు, అజీద్, శేఖర్, ఉప సర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

మొక్కకు ట్రీగార్డు ఏర్పాటు చేస్తున్న శరత్‌రావు →



భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు

అక్కన్నపేట: మండలంలోని అక్కన్నపేట, ధర్మారం గ్రామాల్లో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో ఊరేగింపు సాగింది. ఆలయాలకు చేరుకున్న మహిళలు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచులు వసంత, బాల్‌రాజ్, ఎంపీటీసీ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



అక్కన్నపేటలో బోనాలతో ఊరేగింపు

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

కోహెడ: మండలంలోని వింజపల్లిలో మ్యాక్సుకూర్ ఆస్పత్రి, బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు దివాకర్ 160మందికి పరీలక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పుష్పలత, ఉప సర్పంచ్ కొండాల్ రెడ్డి, బాలవికాస సంస్థ ఇన్‌చార్జి రాజమౌళి, డీపీ జితేందర్, మేనేజర్ కరుణాకర్ పాల్గొన్నారు.

గాగిల్లాపూర్‌లో...

బెజ్జంకి: మండలంలోని గాగిల్లాపూర్‌లో బాలవికాససేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 140 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఐ మిత్ర ఆధ్వర్యంలో తక్కువ ధరకు కంటి అద్దాలు అందజేశారు. సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరోపణలు మాని అభివృద్ధికి పాటుపడాలి

టీజేఏసీ మండల చైర్మన్ మల్లేశం

హుస్నాబాద్: అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పర ఆరోపణలు మాని అభివృద్ధికి పాటుపడాలని టీజేఏసీ మండల చైర్మన్ మల్లేశం సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరస్పర ఆరోపణలతో వాస్తవమేదో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో ప్రజాసంఘాలు, ప్రతిపక్షాలు, మేధావుల సూచనలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇలాగే ఆరోపణలు చేసుకుంటే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. సమావేశంలో టీజేఏసీ నాయకులు రాంచంద్రం, నాగభూషణం, సుదర్శనాచారి, భాస్కరాచారి, గూడూరి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ నుంచి బాసరకు ఆర్టీసీ బస్సు నడపాలి

హుస్నాబాద్: హుస్నాబాద్ నుంచి బాసరకు ఆర్టీసీ బస్సును నడపాలని స్థానికులు శనివారం ఆ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. బాసరలో ప్రసిద్ధి చెందిన సరస్వతీ పుణ్యక్షేత్రం, ట్రిపుల్ ఐటీ ఉండడంతో నిత్యం పదుల సంఖ్యలో భక్తులు, 40నుంచి 50మంది విద్యార్థులు వెళుతుంటారని తెలిపారు. ప్రస్తుతం నేరుగా బస్సు లేకపోవడంతో కొంత ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొన్నారు. వెంటనే బాసరకు నేరుగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

రుబెల్లా టీకా వేయించాలి

కోహెడ: 9 నెలల నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలకు తట్టు, మిజిల్సు, రుబెల్లా వ్యాధి సోకకుండా ఉండడానికి టీకా వేయించాలని సర్పంచ్ నాగేశ్వరి సూచించారు. ఆదివారం రుబెల్లా టీకాపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ నెల 17నుంచి సెప్టెంబర్ 25వ తేదీ వరకు టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రుబెల్లా టీకాతో ప్రాణాంత వ్యాధులను దూరం చేయవచ్చని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	ఫిదా
యాదగిరి	నేనే రాజు నేనే మంత్రి
తూప్రాన్	
వెంకటేశ్వర	జయ జానకి నాయక

బీసీ బిల్లుకు మోసం చేసిన రాజకీయ పార్టీలు

బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్

గజ్వేల్ అర్బన్: పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదించకుండా రాజకీయపార్టీలు మోసం చేశాయని బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 71 సంవత్సరాలు కావస్తున్నా బీసీలు అణిచివేతకు గురవుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని తెలుగు రాష్ట్రాల్లోని బీసీలు ఉద్యమం చేయడంతో ఇద్దరు ముఖ్యమంత్రులు అసెంబ్లీలో తీర్మానం చేశారని పేర్కొన్నారు. అయితే కేంద్రం వద్దకు



విలేకరులతో మాట్లాడుతున్న విక్రమ్‌గౌడ్

తీసుకెళ్లడంలో చిత్తశుద్ధి లేదన్నారు. రెండు రాష్ట్రాల సీఎంకు బీసీలపై ప్రేమ ఉంటే అఖిలపక్ష బృందాన్ని కేంద్రం వద్దకు తీసుకువెళ్లి బీసీ బిల్లుకు ఒప్పించాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయితే బీసీలకు ద్రోహం చేస్తుందో ఆ పార్టీలను భూస్థాపితం చేస్తామని విక్రమ్‌గౌడ్ హెచ్చరించారు. ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ వ్యవస్థను విద్యారంగం నుంచి దూరం చేయాలని, కేజీ నుంచి పీజీ ఉచిత విద్యను అమలు చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమల్లోకి తీసుకురావాలని కోరారు. లక్ష ఉద్యోగాలను భర్తీ చేయాలని, బీసీల జనాభా ధమాషా పద్ధతిన 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని విన్నవించారు. బీసీ గురుకులాలను 270కు పెంచాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు రజనీకాంత్, రమేశ్, సురేశ్, నాగేశ్‌గౌడ్, సుధాకర్, సాయి, ధనుంజయ్, సంజయ్, భాను, నరేశ్ తదితరులున్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటం

కొండపాక: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూ నిరంతర పోరాటం చేస్తుందని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి అన్నారు. పీఆర్టీయూ మండల సర్వసభ సమావేశం ఆది వారం దుద్దెడలోని వైష్ణవి గార్డెన్‌లో జరిగింది. ఈ సందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం పోరాటం చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా రాంచంద్రారెడ్డి

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా రాంచంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా భూపతిరెడ్డి మహిళా ఉపాధ్యక్షురాలిగా తారాబా యి, మహిళా కార్యదర్శిగా సుధారాణి, కార్యదర్శిగా తిరుమలేశ్ ఎన్నికయ్యారు.

సీఎంకు అవార్డు రావడంతో సంబరాలు

మర్కుక్: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకమైన అగ్రికల్చర్ లీడర్‌షిఫ్ అవార్డుకు ఎంపిక కావడంతో మర్కుక్ మండలం ఎర్రవల్లిలో ఆదివారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యబాల్‌రాజు, నాయకులు ఆనంద్ చారి, బాబు, శేఖర్, కృష్ణ, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో శ్రమదానం

సీఎం దత్తత గ్రామమైన ఎర్రవల్లిలో ఆదివారం శ్రమదానం చేశారు. వీధుల్లోని చెత్తాచెదారాన్ని తొలగించారు. మురుగు కాలువలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యబాల్‌రాజ్, నాయకులు నవీన్, భిక్షపతి, మల్లేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

జగదేవ్‌పూర్: మండలంలోని చదువురాని వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే సాక్షరభారత్ లక్ష్యమని గజ్వేల్ డివిజన్ సూపర్‌వైజర్ వంటేరు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాక్షరభారత్ అభ్యాసకులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ చదవడం, రాయడం నేర్పడమే లక్ష్యమన్నారు. మండలంలో 230మంది అభ్యాసకులు ఉండగా ఆదివారం 180మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ జహంగీర్, వీసీవోలు పాల్గొన్నారు.

రాయపోల్, దౌల్తాబాద్ గ్రామాల్లో...

గజ్వేల్ అర్బన్/రాయపోల్: రాయపోల్, దౌల్తాబాద్ మండలాల్లో ఆదివారం సాక్షరభారత్ అభ్యాసకులకు పరీక్షలు నిర్వహించారు. గ్రామానికి పది మంది చొప్పున నిరక్షరాస్యులను గుర్తించి పరీక్షలు నిర్వహించినట్లు సాక్షరభారత్ సిబ్బంది తెలిపారు.

హరితహారం పనుల పరిశీలన

గజ్వేల్ అర్బన్: పట్టణ పరిధిలోని రోడ్డు వెంట చేపట్టిన హరితహారం పనులను ఆదివారం గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు పరిశీలించారు. ప్రజ్ఞాపూర్‌లో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ముగిసిన బొడ్రాయి ఉత్సవాలు

జగదేవ్‌పూర్: మండలంలోని తీగుల్ నర్సాపూర్‌లో బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. నాలుగు రోజులుగా పలు రకాల పూజలు నిర్వహించారు. ఆదివారం దుర్గామాతకు బోనాల ఊరేగింపు నిర్వహించారు. వేడుకల్లో సర్పంచ్ రజిత , ఎంపీటీసీ శకుంతల, ఉత్సవాల నిర్వాహకులు లక్ష్మీనర్సింహారెడ్డి, కనకారెడ్డి, దేశాయిరెడ్డి, ఎల్లయ్య, కనకయ్య పాల్గొన్నారు.

మేరు కార్యవర్గం ఎన్నిక

గజ్వేల్ అర్బన్ /గజ్వేల్ టౌన్: మేరు(దర్జీలు) గజ్వేల్ మండల కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా బాబు, కార్యదర్శిగా మల్లేశం, సంయుక్త కార్యదర్శిగా మల్లేశ్, కోశాధికారిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా భిక్షపతి, జగదీశ్, భరత్ కుమార్, నర్సింగరావు, ధనుంజ య, ఆర్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

గజ్వేల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గజ్వేల్ అర్బన్/గజ్వేల్ టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. యోగ క్షేమాలు తెలుసుకొని, వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నరేందర్‌రెడ్డి, వేణు, విజయ్, నాగేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి: యూత్ కాంగ్రెస్

గజ్వేల్ అర్బన్: దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్, నియోజకవర్గ అధ్యక్షులు భానుప్రకాశ్‌రావు, రామరాజుపంతులు, ఎస్సీ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నర్సింలులు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అని



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహాచారీ, మల్లేశం, లక్ష్మారెడ్డి, ఎక్బాల్, శివకుమార్, శ్రీనివాస్, చంద్రం, ప్రేమ్‌కుమార్, బాలకోటి, రాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీశ్రీనివాసుల కల్యాణం

గజ్వేల్ అర్బన్: పట్టణంలోని వెంకటేశ్వరాలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా లక్ష్మీశ్రీనివాసుడి కల్యాణం జరిింది. ఆలయ అర్చకులు శేషం శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకలో భక్తులు భారీగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యం లో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ శాశ్వత కమిటీ అధ్యక్షుడు వెంకటేశం, సభ్యులు, నాయకులు రమేశ్, శ్రీనివాస్, రుక్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో అధికారం మాదే: బీజేపీ



విలేకరులతో మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

మర్కుక్: రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీజేపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2019లో తెలంగాణలో అధిరాన పగ్గాలు చేపడతామన్నారు. గడప గడపకు వెళ్లి ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. సేవకుడే నాయకుడనే దానికి ప్రధాని మోదీయే నిదర్శమన్నారు. సమావేశంలో నాయకులు రాంరెడ్డి, శ్రీనివాస్, రాములు, రాంచంద్రం, ప్రభాకర్‌రెడ్డి, మధుసూదన్, శామ్యూల్, బాలకృష్ణారెడ్డి, కరుణాకర్, రాజయ్య, వెంకటేశ్, గంగాధర్, రమేశ్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు పీఆర్టీయూ మండల సమావేశం

ములుగు: ఈ నెల 22న పీఆర్టీయూ మండల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ యూనియన్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ స్థానిక కేఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో సమావేశం ఉంటుందని, నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు వివరించారు.

భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు బోనాలు

గజ్వేల్ అర్బన్: శ్రావణమాసం చివరి ఆదివారం సందర్భంగా మండలంలోని కొడకండ్ల, ప్రజ్ఞాపూర్ గ్రామాల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రజ్ఞాపూర్‌లో ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో, కొడకండ్లలో యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు సాగింది. వేడుకల్లో సర్పంచ్ మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ అంజి యాదవ్, నాయకులు బాలయ్య, యాదయ్య, లింగయ్య, దుర్గయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు

తున్కిబొల్లారంలో...

ములుగు: మండలంలోని తున్కిబొల్లారంలో ఆదివారం గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ ఉత్సవాల్లో స్థానికులతోపాటు సమీప గ్రామాల నుంచి బంధువులు పాల్గొన్నారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. గ్రామదేవలకు మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. బోనాలు తీసుకెళ్లే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు సర్పంచ్ బాలేష్ తెలిపారు.

బొబ్బాయిపల్లి, బందారం గ్రామాల్లో..

కొండపాక: మండలంలోని బొబ్బాయిపల్లిలో ఆదివారం గ్రామదేవతలకు బోనాలు తీశారు. మహిళలు, యువతులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ మాతకు సమర్పించారు. వేడుకల్లో ఎంపీటీసీ సభ్యురాలు సద్గుణ పాల్గొన్నారు. బందారంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బోనాలు చేశారు. మాంకాలమ్మ, పోచమ్మకు బోనాలు సమర్పించారు.

రుద్రేశ్వరాలయంలో శత రుద్రాభిషేకం

కొండపాక: మండల కేంద్రంలోని రుద్రేశ్వరాలయంలో ఆదివారం శత రుద్రాభిషేకం నిర్వహించారు. వేద పండితులు జనమంచి సీతారామశర్మ ఆధ్వర్యంలో అభిషేకం, పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన బాలయ్య దంపతులు శత రుద్రాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి, రుద్రేశ్వరాలయ ట్రస్టు ప్రతినిధులు వెంకటరమణశర్మ, వీరేశం, కనకయ్య పాల్గొన్నారు.

దుద్దెడలో చండీ యాగం

కొండపాక: మండలంలోని దుద్దెడ శంభు ఆలయంలో ఆదివారం చండీ సప్తశతి హోమం నిర్వహించారు. వేద పండితులు గొల్ల పల్లి రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌కు చెందిన వినోద్, చంద్రకళ హోమం చేశారు. పూజల అనంతరం ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతిఏటా సప్తశతి హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, నాయకులు కమ్మరి శ్రీనివాస్, పెద్ది నర్సయ్య, వీ శ్రీనివాస్, దేశాయిరెడ్డి, గోనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో ఆదివారమూ..

పప్పన్నమే


చేర్యాల కస్తూర్బా పాఠశాల

- చేర్యాల కస్తూర్బా పాఠశాలలో సక్రమంగా అమలుకాని మెనూ
- మూడువారాలుగా ఆదివారం రోజు చికెన్ కరువు
- స్థానికంగా అందుబాటులో ఉండని పాఠశాల ప్రత్యేకాధికారి
- భోజన నిర్వహణతో పాటు కాస్మోటిక్ చార్జీలచెల్లింపులో అవకతవకలు
- సమయపాలనలోనూ నిర్లక్ష్యం... ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు
- విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

చేర్యాల : చేర్యాల మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందడం లేదు. నిబంధనల మేరకు ఏరోజు నిర్దేశించిన భోజనాన్ని ఆ రోజు అందించాల్సి ఉన్నా పాఠశాల నిర్వహకులు విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రతీ ఆదివారం చికెన్, బిర్యానీ భోజనం విద్యార్థులకు అందించాల్సి ఉంది. కానీ మూడు వారాలుగా విద్యార్థులకు వీటిని అందించడం లేదు. ఈ మేరకు ఆదివారం కేవలం క్యాబేజీ కూర, చారు, అన్నం మాత్రమే విద్యార్థులకు పెట్టారు. ఇక పాఠశాల ప్రత్యేకాధికారి సల్మా స్థానికంగా అందుబాటులో ఉండాల్సి ఉన్నా, తాపీగా ఉదయం 11 గంటలకు హాజరవుతున్నారనే విమర్శలున్నాయి. పాఠశాల నిర్వహణలో అవకతవకలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం మినహా ఇతర రోజుల్లోనూ రెండురోజులు విధిగా నైట్‌డ్యూటీ విధులు నిర్వర్తించాల్సి ఉండగా, కేవలం నాలుగు రోజులు మాత్రమే హాజరవుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. స్థానికంగా ఉండని కారణంగా ఆమె గైర్హాజరీలోనే రోజూ ఉదయం విద్యార్థులు ప్రార్థన కొనసాగిస్తున్నారు. పాఠశాల ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా ప్రార్థన సమయానికి ఆమె హాజరైన రోజులు వేళ్లమీద లెక్కపెట్టవచ్చని కొందరు పేర్కొంటున్నారు. ప్రతీ ఆదివారం 100మంది విద్యార్థులకు 10కిలోల చొప్పున చికెన్ తీసుకురావాల్సి ఉన్నా కోతపెట్టి సవరిస్తూ కడుపు కొడుతున్నారు. మూడువారాలుగా పప్పుచారుకే పరిమితం చేయడం చర్చనీయాశంగా మారింది. విద్యార్థులకు ప్రభుత్వం ప్రతినెలా రూ.100 చొప్పున అందించే కాస్మోటిక్ చార్జీల్లోనూ ఒకనెల డబ్బులు ఇవ్వకుండా చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పాఠశాలను సక్రమంగా నిర్వర్తించాల్సిన ప్రత్యేకాధికారే విధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తుండటంతో సిబ్బంది పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అర్థమవుతోంది. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో సిబ్బందికి ఆమె మధ్య మనస్పర్థలు రావడంతో గతేడాది పరీక్ష ఫలితాలు కూడా సరిగ్గా రాలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆమె ఆధ్వర్యంలోనే నిర్వహించాల్సి ఉన్నిన సెలవు తీసుకోకుండానే గైర్హాజరయ్యారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పతాకావిష్కరణ చేశారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో కూడా కక్కుర్తికి పాల్పడటంతో పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇదిలాఉండగా గతంలో పాఠశాల నిర్వహకుల నిర్లక్ష్యం వలన పలువురు విద్యార్థునులు అస్వస్థతకు గురవ డం దుమారం రేపింది. మరో విద్యార్థిని తేలుకాటుకు గురైనా స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో సిద్దిపేటకు తరలించారు.

పాఠశాలను పరిశీలించిన సీఆర్పీ

ఆదివారం స్థానిక కస్తూర్బా పాఠశాల విద్యార్థినీలు చికెన్‌కు నోచుకోలేదు. ఈ విషయం పై పాఠశాల ప్రత్యేకాధికారి సల్మాను 'ఆంధ్రజ్యోతి' ఫోన్‌లో వివరణ కోరగా రేపు పాఠశాలకు వచ్చి సమాధానం చెబుతానని పేర్కొనడం గమనార్హం. ఇదే విషయాన్ని ఎంఈవో రాములుకు తెలపడంతో మహిళా సీఆర్పీని పాఠశాల పరిశీలనకు పంపించారు. విద్యారులు భోజనంలో చికెన్ బదులుగా క్యాబేజీ కూర, చారు తినడాన్ని ఆమె పరిశీలించారు. ఈ విషయాన్ని ఎంఈవో రాములుకు ఆమె తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల నిర్వహణ తీరుతో పాటు భోజన అమలులో నెలకొన్న అవకతవకలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నాయకుడు పాటిస్తే జనం ఆచరిస్తారు. ఇది నిత్య సత్యం. అందుకు హరీశ్‌రావే నిలువెత్తు సాక్ష్యం. అందుకే ఆయన ఆచరిస్తాడు.. ప్రజలు పాటిస్తారు. జనం నాడిని పట్టుకున్న మంత్రి హరీశ్‌రావు హరితహారంలో కొత్త ఒరవడి సృష్టించాడు. పుట్టిన రోజైనా.. సంస్మరణ సభ అయినా ఒక మొక్క నాటండి అని సందేశమిస్తూ ఉంటాడు. దాన్ని మొదట ఆయనే చేసి చూపించాడు. ఇక జనంతో పాటు ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఆ బాటలోనే వెళ్తున్నారు. సందర్భం వస్తే మొక్క నాటేస్తున్నారు. అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మంత్రి ఆశయాన్ని సాధిస్తున్నారు. ప్రతి ప్రాంతంలో పచ్చదనంపరుచుకునేలా పాటుపడుతున్నారు.


ఆదర్శం: తన పుట్టిన రోజు సందర్భంగా మొక్కను నాటుతున్న మంత్రి హరీశ్‌రావు (ఫైల్)



'మొక్క'వోని దీక్ష..

వనమే ప్రతిచోట

- హరితహారంలో కొత్త ఒరవడి
- జనంలో స్ఫూర్తిని నింపిన మంత్రి హరీశ్‌రావు
- జన్మదినాలను పురస్కరించుకుని మొక్కలు నాటుతున్న ప్రజలు
- ప్రేరణతో ముందడగే స్తోన్న జనం
- అంతటా పచ్చదనమే

సిద్దిపేట టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారాన్ని ప్రజలు ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నారు. రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన స్ఫూర్తితో అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. మూడు సంవత్సరాలుగా మంత్రి తన జన్మదినం సందర్భంగా మొక్కలను నాటుతూ ప్రజల్లో, టీఆర్ఎస్ శ్రేణుల్లో స్ఫూర్తిని నింపుతున్నారు. మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటను ఇప్పటికే అన్ని రంగాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపారు. 'ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే సకాలంలో వర్షాలు కురవాలి.. వర్షాలు కురవాలంటే మొక్కలు నాటాలి' అంటూ మంత్రి హరీశ్‌రావు పెద్దఎత్తున ప్రజలను, నాయకులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వస్తున్నారు. బహిరంగ సభల్లో, సమావేశాల్లోనైనా మొక్కల గురించే ప్రధానంగా ప్రసంగిస్తున్నారు. చెట్లు లేనిది మానవ జీవితం లేదని ఎన్నో సందార్భాల్లో ఆయన పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

పుట్టిన రోజున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మంత్రి ఎన్నోసార్లు పిలుపునిచ్చారు. ఈ మాట ఇటు నాయకుల్లో, అటు ప్రజల్లో, అధికారుల్లో స్ఫూర్తిని నింపింది. ఆయన చెప్పిన మాటను జనమంతా పాటిస్తున్నారు. పుట్టిన రోజున కేక్ కట్ చేయడం, సీట్లు పంచడం బోకేలు ఇవ్వడం అనేది పాత పద్ధతి. మొక్కలు నాటడం అనే నూతన ఒరవడిని సృష్టించింది మంత్రి హరీశ్‌రావు దీనికి శ్రీకారం చుట్టారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మునిసిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, అంబటి వెంకట్ గౌడ్, బర్ల మల్లికార్జున్, నాయకులు గుండు శ్రీనివాస్, నాయకం వెంకటేశ్, గుడాల శ్రీకాంత్, సాకి ఆనంద్, వేలేటి రాధాకృష్ణశర్మ తదితరులే కాకుండా అనేక మంది తమ పుట్టిన రోజున మొక్కలు నాటారు.

మంత్రి ముందు చూపు

మొక్కల నాటే విషయంలో మంత్రి హరీశ్‌రావుకు చాలా ముందుచూపు ఉంది. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి పెద్దఎత్తున మొక్కలను నాటుతూనే ఉన్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు నియోజకవర్గంలో మొక్కలు నాటడానికి ప్రణాళిక రూపొందిస్తారు. అధికారులను, ప్రజలను, నాయకులను అప్రమత్తం చేస్తారు. నాటిన మొక్కలు ఎండిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటు ఉంటారు. ఒకప్పుడు ఆయన ఆధ్వర్యంలో నాటిన మొక్కలు ఇప్పుడు పట్టణానికి శోభను తీసుకొస్తున్నాయి.

స్మృతిలో ఓ మొక్క

పుట్టిన రోజు మొక్క నాటడం ఒక నూతన ఒరవడి అయితే... మరణించిన వారికి గుర్తుగా మొక్క నాటాలని మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటలో స్మృతివనం ఏర్పాటు చేశారు. చనిపోయిన వారిని స్మరించుకుంటూ మొక్క నాటాలని మంత్రి ఇచ్చిన సూచనలను ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు పాటిస్తున్నారు. వారి కుటుంబీకులు ఎవరైన చనిపోతే గుర్తుగా మొక్కను నాటి సంరక్షిస్తున్నారు. ఇలా పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకుని, చనిపోయిన వారిని స్మరించుకుంటూ మొక్కలు నాటుతున్నారు జనమంతా. ఇక కొందరు మొక్కను నాటి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఇది మరికొందరిలో స్ఫూర్తిని నింపుతోంది. చాలా మంది మొక్కలు నాటడానికి ప్రేరణ ఇస్తోంది. ఈ మొక్కలు నాటే విషయాన్ని మంత్రికి పోస్ట్ చేయడంతోనే వారిని అభినందించి మరింత పోత్సాహం ఇస్తున్నారు. దీంతో మొక్కలు నాటడం ఉద్యమంలా కొనసాగుతోంది. ప్రతి ప్రాంతం పచ్చని చెట్లతో శోభను సంతరించుకుంటోంది.

మొక్కలతోనే బతుకుదెరువు



మొక్కలతోనే మానవ మనుగడ సాగుతుంది. వర్షాలు సకాలంలో కురిసి ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారు. పుట్టిన రోజున కేక్ కట్ చేయడం, బోకేలు ఇవ్వడం, స్వీట్లు పంచడమే కాకుండా మొక్కలు నాటాలి. దీని వల్ల వర్షాలు కురిసి మానవ జీవనం ఆనందంగా సాగుతుంది. మనిషి పుట్టిన తర్వాత వారిని వేసే తొట్టెలకు కట్టెనే, మనిషి చనిపోయినా అంతిమయాత్రలో పాడెకు కట్టెనే వాడుతాం. కావున కట్టె ప్రాధాన్యత మరిచిపోకుండా అందరూ మొక్కలు నాటి సంరక్షించాలి.

- హరీశ్‌రావు, భారీనీటిపారుదల శాఖ మంత్రి




స్మృతి వనంలో మొక్కను నాటిన కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి కుటుంబీకులు (ఫైల్), పుట్టిన రోజు సందర్భంగా మొక్కను నాటుతున్న నాయకం వెంకటేశ్ (ఫైల్), మొక్కను నాటుతున్న అనన్యారెడ్డి(ఫైల్)


బొల్లారంలో ఒడిశావాసులు నిర్మించుకుంటున్న సూర్య భగవాన్ దేవాలయం

బొల్లారం..

అందరికీ ఆశ్రయమిస్తోంది

- మినీ ఇండియాగా మారిన జిన్నారం మండలంలోని బొల్లారం
- దేశంలోని పలు ప్రాంతాల ప్రజలకు ఆవాసం
- పరిశ్రమల్లో ఉపాధి, వ్యాపారాలు చేసుకుంటూ జీవనం
- భారీ పారిశ్రామికీకరణతో ప్రపంచస్థాయి గుర్తింపు
- అన్ని ప్రాంతాల సంప్రదాయాలతో నిత్యం పండుగ వాతావరణం

జిన్నారం: దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఒకే చోట కనిపిస్తే విశేషంగా భావిస్తాం. కానీ ఒక గ్రామంలోనే వేల సంఖ్యలో అలాంటి జనం నివాసం ఉండటం ప్రత్యేకమనే చెప్పాలి కదా. దేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన ప్రజలకు ఉపాధి, ఆశ్రయం కల్పిస్తోంది పారిశ్రామిక గ్రామం బొల్లారం. అందుకే ఈ గ్రామాన్ని మినీ ఇండియాగా పిలుస్తారు. ఇక్కడ పరిశ్రమల్లో ఉపాధి పొందే కార్మికులు, రహదారులపై చిరు వ్యాపారాలు చేసేవారు, వస్త్రాలు, ఎలక్ట్రానిక్ షాపులు, స్వీట్‌కొట్లు, తోపుడు బండ్లు నిర్వహించే వారంతా స్థానికేతరులే.

విభిన్న ప్రాంతాల వారికి ఆశ్రయం

జిన్నారం మండలంలోని బొల్లారం పరిధిలో 250కు పైగా పరిశ్రమలుంటాయి. ఇక్కడ 50 వేల జనాభా ఉంది. 18 కాలనీలతో మినీ పట్టణాన్ని తలపిస్తుంది. స్థానికంగా వివిధ పరిశ్రమలు, స్వయం ఉపాధి రంగాల ఆధారంగా 40 వేలకు పైగా స్థానికేతరుల జీవిస్తున్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ఒకే చోట నివాసం ఉండటంతో ఏడాది పొడుగునా ఇక్కడ వైవిధ్యం కనిపిస్తుంది. రాష్ట్ర రాజధానికి అతి సమీపంలో ఉన్న బొల్లారం ఇతర ప్రాంతాల ప్రజల జీవనాధారంలా మారింది. ఇక్కడ పరిశ్రమలే అన్ని ప్రాంతాల ప్రజలకు కేంద్రంగా మారాయి. వేల సంఖ్యలో కుటుంబాలు ఇక్కడ నివాసం ఉండటంతో నిత్యం రద్దీగాను ఉంటుంది. ఇక స్థానికంగా నివాసం ఉండే ఇతర ప్రాంతాల వారి పండుగలు, సంస్కృతి సంప్రదాయాలతో తరచూ ఏదో ఓ కార్యక్రమాలు కొనసాగుతుంటాయి. ఇక్కడ నివాసం ఉండే ఒడిశా వాసులు సుమారు రూ.2 కోట్లు వెచ్చించి చేపట్టిన పూరీ జగన్నాథ స్వామి ఆలయం పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. అదే విధంగా బీహార్‌వాసులు సూర్య భగవాన్ దేవాలయం వద్ద ఏటా హరేరామ హరే కృష్ణ భజన ఉత్సవ కార్యక్రమాలు చేపడుతుంటారు. ఇక కర్నాటక, కేరళ, తమిళనాడు, అసోం, పశ్చిమబెంగాల్, రాజస్థాన్, గుజరాత్, మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల ప్రజల తమ సంప్రదాయ పండగలను ఘనంగా నిర్వహిస్తుంటారు.

పరిశ్రమలతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు

రాష్ట్రం, జిల్లాలోనే కాదు స్థానికంగా ఉన్న పలు ముఖ్యమైన పరిశ్రమలతో ఆసియా ఖండంలోనే బొల్లారం పేరెన్నిక గల ప్రాంతంగా గుర్తింపు పొందింది. ఇక్కడ ఉన్న పలు ఫార్మ పరిశ్రమలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు సాధించాయి. ఇక జిల్లాలో అత్యధిక జనాభాతో పాటు, పరిశ్రమలు కలిగి ఏటా రూ. 5 కోట్ల వరకు ఆదాయం గల పంచాయతీగా రికార్డు కెక్కింది. రాజకీయంగాను జిల్లా, మండల స్థాయిలో బొల్లారానికి ప్రత్యేకతలు ఉన్నాయి. జిన్నారం మండలంలో 20 ఏళ్లుగా మండల స్థాయి ముఖ్యమైన స్థానాలు ఈ గ్రామ నాయకులే చేపడితే 9 మంది ఎంపీటీసీలతో ఎంపీపీ సీటును నిర్ణయించే స్థాయిలో ఉంది. ఆర్థిక, అంగబలం గల నాయకులుగా ఇక్కడి రాజకీయ పార్టీల నాయకులు జిల్లా, రాష్ట్ర స్థాయిలోను పేరొందారు. అనేక ప్రత్యేకతలుండడంతో బొల్లారం గ్రామానికి విశిష్ట ప్రాముఖ్యం ఏర్పడింది.

అందరి సంక్షేమమే ధ్యేయం



బొల్లారంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు జీవించటం ఆనందకరమం. స్థానికేతరులన్న భావనలు ఈ ప్రాంతంలో లేవు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది కుటుంబాలకు చెందిన 1500 వందల మందికి స్థానికంగా స్వంత నివాసాలు ఏర్పాటు చేశాం. త్వరలో అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం నివాసాలు కేటాయిస్తాం. పరిశ్రమలు, వ్యాపారాలు నిర్వహించే అందరికి పంచాయతీ తరఫున చేయూతను అందిస్తాం.

- రోజారాణి, సర్పంచ్



బొల్లారం గ్రామం ఏరియల్ వ్యూ, స్థానికేతరులు నిర్వహించే దుకాణాలు

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్రిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.





'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

విజయవంతమైన 2వ వారం



ASIAN CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN SPP MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FORUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40
INOX MP MALL 10.50,12.55,4.00,7.05,10.10
BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
S2 CINEMAS - వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట
11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం
11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్
11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్
11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నాపూర్ - ఖైరతాబాద్
11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక
11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్
11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ
11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్
11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
11.00,2.00,6.00,9.00

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BIG Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
11.00,2.00,6.00,9.00

శ్రీక్రిష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00	సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20	సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40	సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45	టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20	సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50	ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30	బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM	ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM	బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM	ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00	మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM	ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM	ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
		ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య

70 ఎంఎం ఏ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఏ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఏ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఏ/సి - కొంపల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
T ఏ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఏ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఏ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఏ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఏ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఏ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఏ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఏ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



సంధ్య

35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR మాదాపూర్ - 1.40,10.40
PVR బంజారాహిల్స్ - 10.50,4.10
PVR పంజాగుట్ట ఏ/సి - 1.45,10.30
PVR 11.05,4.20,7.30,10.45
INOX GVK ఏ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఏ/సి - 4.30,10.30
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis ఏ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis ఏ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN ఏ/సి - 10.50,4.30,10.20
ASIAN 10.50,4.30,7.30
ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN 10.40,1.40,7.40,10.30
Cine Planet 10.35,4.25,7.10
MIRAJ ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX L.B.NAGAR 11.00,2.00,10.20
ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఏ/సి - కరీంనగర్ 4.30,10.25
S2 - వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.15,6.15 PM
శివ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM
షా - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ ఏ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఏ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఏ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఏ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఏ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్ 11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సత్యం ఏ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఏ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemas AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX BVK L.B.NAGAR ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45
T ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX BVK - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి



సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు

కార్మిక సంక్షేమాన్ని

ప్రభుత్వాలు విస్మరించాయి

- శ్రామిక హక్కుల కోసం ఐక్య పోరాటాలు
- కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు

సంగారెడ్డి రూరల్: పెట్టుబడిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొమ్ముకాస్తూ కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు విమర్శించారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. 52 సంస్థల జీవోల కాలపరిమితి ముగిసినా వాటిని సవరించకుండా కాలయాపనన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించి కనీస వేతనాలు రూ.18వేలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. తమ హక్కులను కాపాడుకునేందుకు కార్మికులు ఐక్య పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. సెప్టెంబర్ 19న నిర్వహించే రాష్ట్ర వ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాములు కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు మల్లేశం, సాయిలు, బాగారెడ్డి, ప్రసన్న, మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, దయానంద్, అశోక్, బాల్‌రాజ్, చంద్రయ్య పాల్గొన్నారు.

క్రీడా సంబరాలకు
నవోదయ విద్యాలయం ముస్తాబు

- నేటి నుంచి క్లస్టర్ లెవల్ బాల్‌గేమ్స్
- ప్రారంభించనున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి



సిద్ధమైన మైదానం

వర్గల్ : వర్గల్ జవహార్ నవోదయ విద్యాలయంలో రెండురోజుల పాటు జరిగే క్రీడోత్సవాలకు విద్యాలయంతో పాటు ఆటస్థలం ముస్తాబైంది. రాష్ట్రంలోని జిలాలో ఉన్న నవోదయ విద్యాలయాల విద్యార్థులకు నిర్వహించే ఆటలపోటీలకు వర్గల్ నవోదయ వేదికైంది. సోమవారం ఉదయం నుంచి ప్రారంభం కానున్న క్లస్టర్ లెవల్ బాల్ గేమ్స్ మంగళవారం సాయంత్రం వరకు కొనసాగనున్నాయి. ఈ క్రీడోత్సవాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా వర్గల్ నవోదయ విద్యాలయం విద్యార్థులతో పాటు రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం, రంగారెడ్డి, నల్గొండ, నిజామాబాద్ జిల్లాల నవోదయ విద్యార్థులు 300 మంది పాల్గొననున్నారు. ఈ క్లస్టర్ లెవల్ బాల్ గేమ్స్‌లో హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ ఆటలు నిర్వహించనున్నారు. ఇందులో ప్రతిభ చూపిన వారికి ఇతర రాష్ట్రాల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారు.

ముస్తాబైన ఆట స్థలం

రెండురోజుల పాటు జరిగే క్లస్టర్ లెవల్‌బాల్ గేమ్స్‌కు మైదానం ముస్తాబైంది. క్రీడాపరికరాలకు రంగులు వేశారు. విద్యార్థులు ఆదివారం నుంచి ఆట స్థలంలో ప్రాక్టీసు ప్రారంభించారు.

ఏర్పాట్లు పూర్తి
- వెంకటరమణ, నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్

క్లస్టర్‌లెవల్ బాల్‌గేమ్స్ కోసం నవోదయ విద్యాలయంలో నిర్వహించనున్న పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఇతర జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాం. సోమవారం ఉదయం 10.30 గంటలకు ఆటలను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, గడ ప్రత్యేకాధికారి హన్మంతరావు హాజరవుతారు.



ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులు

పాత రూ.50 నోట్లు చెల్లుతాయి

- స్పష్టం చేసిన బ్యాంకర్లు
- కొత్త నోట్ల ప్రకటనతో ప్రజల్లో చర్చ

మెదక్ అర్బన్: రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నూతనంగా రూ. 50 నోట్లను చలామణిలోకి తీసుకొస్తున్న క్రమంలో పాత నోట్లు రద్దవుతా యనే అపోహలు ప్రజల్లో ఊపందుకుంది. కానీ పాత రూ. 50 నోట్లు కూడా కొనసాగుతాయని బ్యాంకర్లు స్పష్టం చేశారు. ఆర్‌బీఐ భారత సంస్కృతితో నూతనంగా రూ. 50 నోట్లు రూపొందించే చర్యలు చేపట్టింది. మహాత్మా గాంధీ నూతన సిరీస్‌లో ఈ నూతన నోట్లను రూపొందించింది. ఫ్లోరోసెంట్ బ్లూ (నీలిరంగు)తో భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ఓ వైపు ప్రతిబింబించే విధంగా హంపీరథం, స్వచ్ఛభారత్ లోగో మరోవైపు మహాత్మాగాంధీ ఫొటో, అశోకస్తంభం, చిహ్నం ఉండే విధంగా రూపొందిం చారు. కొత్త నోట్లతో పాటు పాత నోట్లు కూడా చెల్లుబాటవుతాయని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. కొత్త నోట్లు విడుదల కాగానే పాత నోట్లు రద్దవు తాయని ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. పాత నోట్లను చిల్లర వ్యాపార దుకాణాల వారు, చిరు వ్యాపారస్థులు, హోటల్ యాజమాన్యాలు పలు చోట్ల తిరస్కరిస్తున్నారని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో కేంద్ర ప్రభుత్వం రూ. 1000, రూ. 500 నోట్లను రద్దు చేసి ఆ నోట్లను తమ ఖాతాల్లో బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకునే విధంగా చర్యలు తీసుకుంది. దాదాపు రెండు నెలలు గడువిచ్చి పెద్ద నోట్లు కేవలం బ్యాంకు లు, అత్యవసర సేవలందించే సంస్థల్లో మాత్రమే చలామణి అయ్యే విధం గా నిర్ణయించింది. దీంతో ప్రజల వద్ద ఉన్న ఆయా పెద్ద నోట్లను వివిధ రకాలుగా డిపాజిట్ల రూపంలో చలామణి చేసుకున్నారు. ఆ తర్వాత రూ. 10 కాయిన్లు కూడా చెల్లవని ప్రచారం జరిగింది. ఆ కాయిన్లను వ్యాపా రులు ఇప్పటికీ తీసుకోవడం లేదు. ప్రభుత్వ సంస్థలు, ఆర్టీసీ వంటి కార్పొ రేషన్లు ఈ కాయిన్లను తీసుకుంటున్నారు. కానీ ప్రైవేటు, చిరు వ్యాపా రులు తిరస్కరిస్తున్నారు. ఇక తాజాగా రూ. 50 నోట్ల వంతు తెరపైకి వచ్చింది. ఇవి కొత్త నోట్లు వస్తున్నట్లు ఆర్‌బీఐ నుంచి ప్రకటన రావడంతో పాత నోట్లు చెల్లవనే ప్రచారం జరుగుతుంది.



శంభులింగేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

శంభులింగేశ్వరాలయంలో
వైభవంగా మాసశివరాత్రి వేడుకలు

వర్గల్ : శంభుగిరి కొండగుహల్లో స్వయంబూగా వెలసిన వర్గల్ శంభులింగేశ్వరాలయంలో మాసశివరాత్రి వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. శ్రావణమాసం ఆఖరి పర్వదినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మాసశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో అర్చకులు వీరభద్రయ్య నేతృత్వంలో స్వామికి మహాన్యాసపూర్వక ఏకదశ రుద్రాభిషేకం, లక్షబిల్వార్చణతో పాటు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి విశేష అభిషేకాలు చేశారు. భక్తులు శంభులింగేశ్వర స్వామి దర్శనంతో పాటు విద్యాధరి క్షేత్రంలోని లక్ష్మీగణపతి, విద్యాసరస్వతి అమ్మవారి ఆలయాలను దర్శించకున్నారు. ఈ వేడుకల దృష్ట్యా ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు భోజన వసతిని ఏర్పాటు చేశారు.



స్వామి వారికి కోడెను కట్టేసి మొక్కు చెల్లించుకుంటున్న భక్తుడు



ఆలయ ప్రాంగణంలో కోలాట నృత్యాలు చేస్తున్న భక్తజన మండలి మహిళలు

కన్నుల పండువగా ఆలయ వార్షికోత్సవం

పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయంలో శత రుద్రాభిషేకం

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పొట్లపల్లి స్వయంబూ రాజేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. ఆలయంలో శ్రావణమాస శివరాత్రి మహాన్యాస పూర్వక శతరుద్ర మహాభిషేకం ఘనంగా నిర్వహించారు. 8 సెప్టెంబర్ 2017 నాటికి 21 సంవత్సరాలు పూర్తవు తున్నందున వేద పండితుల ఆధ్వర్యంలో శత రుద్రాభిషేకాలు జరిపించారు. ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రాంగణంలో భక్తజన మండలి మహిళల కోలాట నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ సిద్దిపేట వాస్తవ్యులు సిద్దరామేశ్వర, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు మార్క చంద్రయ్యగౌడ్, సర్పంచ్ చుక్కశ్రీనివాస్, ఆలయ కమిటి సభ్యులు కొమ్మెర నర్సింహరెడ్డి, వెంకటేశం, కానుగుల మోహన్, బత్తి నిమహేష్ తదితరులున్నారు.



చేర్యాల మండలం వీరన్నపేటలో బోనాలు తీసుకెళ్తున్న గ్రామస్థులు

బోనమెత్తిన చేర్యాల

కన్నులపండువగా బోనాల పండుగ

చేర్యాల : శ్రావణమాసం చివరివారాన్ని పురస్కరించుకుని ఆదివారం చేర్యాల మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పోచమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ, మహంకాళి, పెద్దమ్మ, బీరప్ప దేవతలకు ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు. సాంప్రదాయబద్ధంగా తయారుచేసిన బోనాన్ని మహిళలు తలపై పెట్టుకొని డప్పుచప్పుళ్ల మధ్య గ్రామంలోని ప్రధాన వీధులగుండా ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, పిల్లాపాపలు సంతోషంగా ఉండాలని పూజలు నిర్వహించారు. మండలంలోని ఇతర గ్రామాల్లోనూ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.



ఒగ్గు కళాకారుల విన్యాసాలు

